విశాలాంధ్ర
కృష్ణా జిల్లా

కూచిపూడి నాట్యాచార్యులకు సత్కారాలు

విశాలాంధ్ర -కూచిపూడి: శ్రీ బాలా త్రిపుర సుందరి సమేత రామలింగేశ్వర స్వామి వార్షిక కళ్యాణ మహోత్సవాల్లో నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా మూడో రోజైన శుక్రవారం కూచిపూడి శ్రీ సిద్ధేంద్ర యోగి కళావేదికపై కూచిపూడి నాట్యంలో విశేష సేవలు అందిస్తున్న ఇద్దరు సీనియర్ నాట్యాచార్యులను సత్కరించారు. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం దూర విద్యా కేంద్రం విశ్రాంత సంచాలకులు, కేంద్ర సంగీత నాటక అకాడమీ అభ్యర్థి గ్రహీత, ప్రొఫెసర్ భాగవతుల సేతురామ్ (హైదరాబాద్)కు విద్వన్మణి, మృదంగవైతాళికులు, కూచిపూడి చారిత్రక పరిశోధకులు కీర్తిశేషులు భాగవతుల లక్ష్మీ నరసింహం (బి.ఎల్.ఎన్) (హైదరాబాద్) పురస్కారం ప్రధానం చేశారు. అలాగే నాట్యాచార్య వేదాంతం పార్థసారథి (విజయవాడ)కు నృత్య వాచస్పతి, నాట్య కులపతి కీర్తిశేషులు వేదాంతం పార్వతీశం (కూచిపూడి) పురస్కారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం ఎలక్ట్రికల్ డి.ఈ. మన్నెం భాస్కర్, నాట్యాచార్యులు, కేంద్ర సంగీత నాటక అవార్డు గ్రహీతలు డాక్టర్ వేదాంతం రాధేశ్యాం, పసుమర్తి రత్తయ్య శర్మ, డాక్టరు వేదాంతం రామలింగ శాస్త్రి (కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డు సభ్యులు), డాక్టర్ చింతా రవి బాలకృష్ణ, దేవాలయ పాలకమండలి సభ్యులు కావూరి భానుమూర్తి, డాక్టర్ ఏలేశ్వరపు హనుమంతరావు, పసుమర్తి నారాయణమూర్తి, గ్రంథాలయ పాలకులు వైవి ఫణి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పోషణపక్వాడపై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర-కూచిపూడి: పోషణ పక్వాడా కార్యక్రమంలో భాగంగా 14వ రోజైన శుక్రవారం మొవ్వ ఐ.సి.డి.ఎస్. ప్రాజెక్టు పరిధిలోని మొవ్వ సెక్టార్ కోసూరులో పోషణ అభియాన్ అవగాహన ర్యాలీ నిర్వహించారు. జిల్లా పరిషత్ హైస్కూల్‌లోని కిషోర్ బాలికలకు దీనిపై అవగాహన కల్పించారు. అలాగే వారు తీసుకోవాల్సిన సమతుల ఆహారం గురించి, మెనుస్ట్రువల్ హైజీన్, బాల్యవివాహాలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాఠశాల పరిసర ప్రాంతంలో విద్యార్థులతో నిర్వహించిన ప్రదర్శన అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ ఏనుగు పుణ్యవతి, ఏఎన్ఎం శైలజ, అంగన్వాడీ వర్కర్లు టి శిరీష, పరిమళ గౌరీ, జీవి శివకుమారి, పి పద్మావతి, జి వీరమ్మ, ఆశా వర్కర్ పద్మావతి పాల్గొన్నారు.

జిల్లా వైసీపీ ఎస్సీ విభాగం కార్యదర్శిగా పంద్రాకోల

విశాలాంధ్ర - పెనుగంచిప్రోలు : గ్రామానికి చెందిన పంద్రకోల శ్రీనివాస రావును కృష్ణాజిల్లా ఎస్సీ విభాగం కార్యదర్శిగా జగ్గయ్యపేట శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ శ్రీ సామినేని ఉదయభాను సిఫార్సు మేరకు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నియమించారు. తనకు ఈ పదవి వచ్చేందుకు సిఫార్సు చేసిన ఉదయభానుకు కృతజ్ఞతలు తెలిపారు. రానున్న ఎన్నికల్లో వైసీపీ విజయానికి చిత్తశుద్ధితో కృషి చేస్తానని శ్రీనివాసరావు తెలిపారు. జగ్గయ్యపేట నియోజకవర్గంలో ఉదయభాను, విజయవాడ పార్లమెంట్ ఎన్నికల్లో కేశినేని నాని విజయం తథ్యమని అన్నారు. శ్రీనివాసరావు నియామకం పట్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నెట్ క్యాబ్ చైర్మన్ వేల్పుల రవికుమార్, పెనుగంచిప్రోలు మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ వేల్పుల పద్మకుమారి, సీనియర్ ఎస్సీ విభాగం నాయకులు, ఎనిమిదవ వార్డు పంచాయతీ సభ్యులు గుజ్జర్లపూడి రాంబాయి, గుజ్జర్ల పూడి ఉదయ బాబు హర్షం వ్యక్తం చేశారు. తుమ్మల వెంకట రమణ, తుమ్మల నాగేశ్వరరావు, కొనతం శ్రీనివాసరావు అభినందించారు.

స్వామివార్లను దర్శించుకున్న మధు

విశాలాంధ్ర - పెనుగంచిప్రోలు : గ్రామంలో శ్రీ తిరుపతమ్మ గోపయ్య సమేత స్వామివార్లను "జై భీమ్ రామ్ భారత్ పార్టీ" జగ్గయ్యపేట ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయుచున్న కరిసే మధు శుక్రవారం దర్శించుకున్నారు. విద్యావంతుడైన ఆయన పేద బడుగు బలహీన వర్గాలకు సేవ చేయడానికి జగ్గయ్యపేట శాసనసభ్యుడిగా జై భీమ్ రామ్ భారత్ పార్టీ తరపున నిలబడుతున్నానని, అమ్మవారి ఆశీస్సులు తనకు వుండాలని అమ్మవారిని వేడుకున్నారు.

ఈఓపీఆర్‌డీపై అధికారులు విచారణ

విశాలాంధ్ర-అవనిగడ్డ : ఇఒపి ఆర్‌డిపై చర్యలు తీసుకోవాలంటూ ఈ నెల 20వ తేది బుధవారం టిడిపి మండల పార్టీ అధ్యక్షులు యాసం చిట్టిబాబు ఆధ్వర్యంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి, తహశీల్దార్లకు వినతి పత్రం సమర్పించారు. దీనిపై ఉన్నత అధికారులు మోపిదేవి ఎం.పి.డి.ఓ శ్రీనివాస్‌రావును విచారణ అధికారిగా నియమించడంతో గురువారం మండల పరిధిలోని పలు గ్రామాల్లో విచారణ చేపట్టి శుక్రవారం పిటీషనర్లను మండల పరిషత్ కార్యాలయానికి పిలిపించి విచారణ నిర్వహించారు. ఉన్నత అధికారులకు పూర్తి సమాచారంతో నివేదిక అందిస్తారని శ్రీనివాస్ అన్నారు.

భర్త పీక కోసిన భార్య

విశాలాంధ్ర-వత్సవాయి : కుటుంబ కలహాల నేపథ్యంలో కొడవలితో భర్త పీక కోసిన సంఘటన మండలంలోని మక్కపేట గ్రామంలో చోటుచేసుకుంది. సేకరించిన సమాచారం మేరకు ధారావత్ పార్వతి మరియు కొండాలకు 18 సంవత్సరాల క్రితం వివాహమైనది. అప్పటి నుండి ఎప్పుడు గొడవలు పడుతూ ఉండేవారు 2022వ సంవత్సరంలో అదనపు కట్నం కోసం భర్త వేధిస్తున్నాడని ఫిర్యాదు ఇచ్చి మరల భర్త వద్దనే నివసిస్తూ ఉన్నది. ఈ నేపథ్యంలో శుక్రవారం భార్యాభర్తల గొడవ పడుతూ ఉండగా ఆవేశానికి లోనైన పార్వతి కొడవలితో భర్త పీక కోసింది. క్షతగాత్రుడైన కొండను జగ్గయ్యపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లుగా స్థానిక ఎస్ఐ అభిమన్యు తెలిపారు

సోషల్ మీడియా అంటూ మహిళ హల్‌చల్

విశాలాంధ్ర-గన్నవరం: గన్నవరం వైసిపి కార్యాలయం ఎదుట వీడియో తీస్తున్న మహిళను వైసీపీ కార్యకర్త ఏమిటి ఏమిచేస్తున్నావు అని ప్రశ్నించగా మీరు ఎవరు నాయిష్టం వీడియో తీస్తాను ఏమి చేసుకుంటా ఓ చేసుకో అనగా వైసిపి కార్యాలయం నుండి కార్యకర్తలు వైసిపి నాయకులు ఓలుపల్లి రంగ మెచినేని బాబు వచ్చి ఆమె కారుకు అడ్డంగా కారు పెట్టి పోలీసులకు ఫోన్ చేశారు. నను అడ్డుకుంటే మమ్ములను చంపుతాన్ అంటూ బెదిరిస్తుందని పోలీసులకు వివరించారు.పోలీసులు ఆమె ను ప్రశ్నించగా నేను టిడిపి సోషల్ మీడియా ప్రతినిధుని ఎవరు నన్ను అడగడానికి అని బదులు సమాధానం చెప్పగా ఆమెను గన్నవరం పోలీస్‌స్టేషన్ కు తీసుకువెళ్లారు.గన్నవారం జాతీయరహదారి ట్రాఫిక్ జామ్ అయింది. పోలీసులు ట్రాఫిక్ ను క్లియర్ చేశారు. గన్నవరం పట్టణ ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

ప్రవీణ్ ప్రకాష్ పర్యటన విజయవంతం

విశాలాంధ్ర బ్యూరో-మచిలీపట్నం: విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ పర్యటన నగరంలోని ప్రధాన మున్సిపల్ పార్కు ఉన్నత పాఠశాలలో విజయవంతంగా ముగిసింది. ఆకస్మిక పర్యటనలో భాగంగా మున్సిపల్ ప్రధాన పార్కు ఉన్నత పాఠశాలను శుక్రవారం మధ్యాహ్నం ఆయన సందర్శించారు. వచ్చిన వెంటనే 9వ తరగతి విద్యార్థుల క్లాసు రూమ్‌లోకి వెళ్లి స్మార్ట్ టీవీలు, ట్యాబ్స్, ఐఎఫ్పీల పనితీరు విద్యార్థులను అడిగి క్షుణ్ణంగా తెలుసుకున్నారు. ఫ్యూచర్ స్కిల్ ఎక్స్పర్ట్ ట్రైని తేజస్విని ఐఎఫ్పి, స్మార్ట్ టీవీలపై సమగ్రంగా పాఠ్యాంశంపై బోధించారు. వాటి పనితీరును సవివరంగా వివరించిన తేజస్విని బోధనా తీరు పట్ల ప్రవీణ్ ప్రకాష్ మంత్ర ముగ్దులయ్యారు. విద్యార్థులకు పాఠ్యాంశ బోధనలు అర్థమవుతున్నాయా? లేదా? అని ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా అడిగి తెలుసుకున్నారు. ఆయన వస్తున్నారంటే చాలు హడలెత్తిపోయే పాఠశాలలు రాష్ట్రవ్యాప్తంగా చాలానే ఉన్నాయి. అలాంటి ప్రవీణ్ ప్రకాష్ ఆప్యాయంగా, చెరగని చిరునవ్వుతో,ప్రేమతో, విద్యార్థులతో మమేకమై పాఠ్య బోధనను పరిశీలించడం నిజంగా మంత్రముగ్ధుల్ని చేసింది. స్కిల్స్ ఎక్స్పర్ట్ ట్రైనీ తేజస్వినిని ఈ సందర్భంగా ప్రవీణ్ ప్రకాష్ అభినందించారు. తరగతి ఉపాధ్యాయిని పుష్ప కుమారిని ప్రత్యేకంగా ఇంగ్లీషులో మాట్లాడి వివరించమని తెలిపారు. వారిని కూడా అభినందించడం విశేషం.

ఉన్నత పాఠశాల సందర్శించి సంతృప్తి
ఊపిరి పీల్చుకున్న జిల్లా అధికారులు

బాధ్యత, అంకిత భావం, క్రమశిక్షణతో కూడిన విద్య, సమయపాలన చూసి సంతృప్తి వ్యక్తం చేసి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామకృష్ణను పాఠశాల అత్యంత సమర్థవంతంగా నిర్వహించడం పట్ల ప్రత్యేకంగా అభినందించారు. హమ్మయ్య ప్రవీణ్ ప్రకాష్ పర్యటన ముగిసిందని, జిల్లాలోని ఉపాధ్యాయులు ఊపిరి పీల్చుకున్నారు. ఇన్నాళ్లు ప్రవీణ్ ప్రకాష్ పర్యటనలు అంటే హడలెత్తిపోయిన ఉపాధ్యాయులు చెరగని చిరునవ్వుతో, ఏ విధమైన మందలింపులు లేకుండా ఉపాధ్యాయులను ఉత్తేజపరిచేలాగా ఆయన పర్యటించడం పట్ల ఒకింత ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశారు. ఆయన వెంట కేంద్ర పరిశీలకులు, ఆశిష్ కుమార్ సక్సేనా డిప్యూటీ సెక్రటరీ జెం, హరీష్ చంద్ర డిప్యూటీ సెక్రటరీ హోమ్ అఫైర్స్, డైరెక్టర్ కృష్ణాజిల్లా పరీక్షల అబ్జర్వర్ శ్రీనివాసులు రెడ్డి, రీజనల్ జాయింట్ డైరెక్టర్ నాగమణి, డీఈవో తాహెరా సుల్తానా, ఎంఈఓ దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పడి లేచిన కెరటం 'విక్కుర్తి'

పవన్ కళ్యాణ్‌తో విక్కుర్తి

విశాలాంధ్ర-అవనిగడ్డ : నియోజకవర్గ రాజకీయ వర్గాల్లో గడిచిన మూడు నెలలుగా ప్రధానంగా వినిపిస్తున్న పేరు తెలుగుదేశం, జనసేన, బీజేపీల పొత్తులో భాగంగా జనసేన పార్టీ తరుపున ప్రధానంగా పరిశీలనలో ఉన్న పేరు విక్కుర్తి శ్రీనివాస్. ఇంతకీ ఎవరూ ఈ శ్రీనివాస్. జనసేన టిక్కెట్ ఆశిస్తున్న పదుల సంఖ్యలో ఉన్న ఆశావాహులలో ఎందుకు ఈయన పేరు ప్రధానంగా చర్చకు వస్తుంది.

అవనిగడ్డ నియోజకవర్గం నుంచి జనసేన తరుపున పోటీ చేసేందుకు పావులు కదుపుతున్న శ్రీనివాస్ నేడు ఒక విజయవంతమైన పారిశ్రామిక వేత్తగా, వ్యాపార వేత్తగా అందరికి తెలిసిన వ్యక్తి కానీ ఆయన ప్రస్తానం గురించి తెలిసిన వారికి మాత్రమే ఆయనో పడిలేచిన కెరటం. ఎరోనాటిక్ ఇంజనీరింగ్ చదివిన విక్కుర్తి శ్రీనివాస్ విద్యాభ్యాసం పూర్తి అయిన వెంటనే తన తండ్రి ద్వారా వచ్చిన సివిల్ కాంట్రాక్ట్ రంగంలోనికి అడుగు పెట్టారు. అప్పటికే నష్టాల్లో ఉన్న తన కుటుంబ వ్యాపారాన్ని గాడిన పెట్టేందుకు ఆరంభంలోనే ఇబ్బందులు ఎదుర్కొన్న శ్రీనివాస్ తన ముందు ఉన్న తొలి సవాల్‌ను విజయవంతంగా అధిగమించారు. అక్కడ నుండి విజయం కోసం అహర్నిశలు శ్రమించి తొలిత క్లాస్1 కాంట్రాక్టర్‌గా ఎదిగిన శ్రీనివాస్ నిదానంగా ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలపర్‌గా అనంతరం డిస్ట్రిబ్యూటర్‌గా ఎదిగి నియోజకవర్గ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయికి అక్కడ నుండి జాతీయ స్థాయికి తన వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరించారు. చిన్న కాంట్రాక్టర్‌గా ప్రారంభం అయిన శ్రీనివాస్ నేడు వందల కోట్ల ప్రాజెక్టులను సమర్థవంతంగా చేపట్టే స్థాయికి తన వ్యాపారాలు విస్తరించుకోవడంతో ఆయన పట్టుదల కృషి నేటి యువతకు ఆదర్శం.

సాయం అడిగితే కాదనే నైజం..

ఎదగడం అంటే కేవలం తాను ఒక్కడే ఎదిగితే మాత్రమే కాదని, సాయం అడిగిన ప్రతి ఒక్కరికి సాయం అందించడం, యువతకు ఉపాధి అవకాశాలు కలుగచేయడం నిజమైన అభివృద్ధి అన్న లక్ష్యంతో శ్రీనివాస్ నియోజకవర్గంలో వందల సంఖ్యలో యువతకు చేదోడుగా నిలిచారు. గడిచిన 20 ఏళ్ళుగా వందలాది మంది యువతకు ఉద్యోగ అవకాశాలు అందించడంతోపాటు వందలాది మందికి వైద్య అవశరాలు, విద్యావసరాలు తీర్చిన ఆయన ఎన్నడూ ఆ పనులను ప్రచారానికి వాడుకోలేదు. హైదరాబాద్ ఫిల్మింనగర్‌లోని ఆయన నివాసానికి ప్రతి నిత్యం 10 మంది తగ్గకుండా పలు పనుల కోసం వెళ్ళే వారికి పనులు చేసి పెట్టడమే కాక, వారికి దారి ఖర్చులు కూడా ఇచ్చి పంపే నైజం. చదువు పూర్తి అయ్యి ఉపాధి కోసం హైదరాబాద్ వెళ్ళే వారికి ఆశ్రయం కల్పించి వారికి ఒక దారి చూపించే శ్రీనివాస్ నైజం కులాలకు అతీతంగా ఆయనకు అభిమానులను సంపాదించి పెట్టింది.

జనసేన రేసులో ముందంజలో శ్రీనివాస్..

దాదాపు మూడు దశాబ్దాల విజయవంతమైన వ్యాపార ప్రస్తానం వందలాది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించిన పరోపకార నైజం కలిగిన శ్రీనివాస్ జనసేన పార్టీ తరుపున అవనిగడ్డ నియోజకవర్గం నుండి పోటీ చేసేందుకు పావులు కదుపుతున్నారు. విజయవంతమైన కాంట్రాక్టర్‌గా తనకు ఏర్పడిన ప్రతి పరిచయాన్ని నియోజకవర్గ అభివృద్ధి కోసం వినియోగించిన శ్రీనివాస్ పలు అభివృద్ధి కార్యక్రమాలు మంజూరు చేయిచడంలో తెర వెనుక చేసిన ప్రయత్నాలు రాజకీయ అవగాహన ఉన్న ప్రతి ఒక్కరికి తెలిసినవే. ఉభయ తెలుగు రాష్ట్రాల్లోనే కాక దేశ వ్యాప్తంగా రాజకీయంగా పలుకుబడి ఉన్న శ్రీనివాస్ అవనిగడ్డ జనసేన అభ్యర్థి రేసులో ముందు ఉన్నట్లుగా వార్తలు షికార్లు చేస్తున్నాయి. ప్రజల కష్టాలు, అవసరాలు తెలియడమే కాక, వాటి పరిష్కార మార్గాలు కూడా తెలిసిన విక్కుర్తి శ్రీనివాస్ లాంటి నేతకు జనసేన పార్టీ టిక్కెట్ కేటాయిస్తే ఆయన గెలుపు నల్లేరు మీద నడకలా సాగిపోతుందన్నా ధీమా జనసేన కార్యకర్తల్లో కనిపిస్తుంది. ఆయన అభ్యర్థిత్వాన్ని ఆశీస్తున్నారన్న విషయం తెలిసిన వెంటనే జనసేన కార్యకర్తలు, వీరమహిళలు వర్గాలకు అతీతంగా ఆయనను కలిసి మద్దతు తెలుపుతున్న తీరు ఆయనకు టిక్కెట్ ఇస్తే గెలుపుకు దోహద పడుతుందని రాజకీయ విశ్లేషకుల అంచనా.

అవనిగడ్డ జనసేన అభ్యర్థి రేసులో విక్కుర్తి శ్రీనివాస్ ముందంజ..

అవనిగడ్డ వీర మహిళలతో..

వీరభద్రపురంలో బాబు షూరిటి భవిష్యత్తు గ్యారంటీ

విశాలాంధ్ర-పెడన : రానున్న ఎన్నికలలో టిడిపి జనసేన బిజెపి కూటమికి విజయం చేకూర్చాలని పెడన నియోజవర్గ శాసనసభ ఉమ్మడిఅభ్యర్థి కాగిత కృష్ణ ప్రసాద్ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం పట్టణంలోని వీరభద్రపురం జోగనంద రావు కాలనీలో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కాగితకు వీరభద్రపురంలో ప్రజలు అడుగడుగునా నీరాజనాలు పలుకుతూ మహిళలు హారతులు ఇచ్చి స్వాగతం పలికారు ఈ సందర్భంగా కాగిత మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి అరాచక పాలన నుండి ప్రజాస్వామ్యాన్ని రక్షించేందుకు ఏర్పడిన కూటమికి విజయం చేకూర్చాలని ఆయన ప్రజలకు సూచించారు. వీరభద్రపురంలో గడపగడపకు తిరుగుతూ సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ ప్రజల సమస్యలను తెలుసుకుంటూ కలంకారి పరిశ్రమలో స్క్రీన్ ప్రింట్ లాగుతూ కలంకారీ కార్మికులకు అండగా ఉంటూ సహాయ సహకారాలు అందిస్తామని భరోసానిస్తూ ప్రతి ఒక్కరు సైకిల్ గుర్తుపై ఓటు వేసి నన్ను శాసనసభ్యులుగా గెలిపించి నారా చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రి చేయాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు, నియోజకవర్గ పరిశీలకులు సాధన బోయిన ఏడుకొండలు, జనసేన పార్టీ 12వ వార్డు కౌన్సిలర్ మట్టా. పావని, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ అబ్దుల్ హయ్యుం,పట్టణ అధ్యక్షులు యక్కల శ్యామలయ్య, ప్రధాన కార్యదర్శి వాహెబ్ ఖాన్,రాష్ట్ర దేవాంగ సాధికార కమిటీ సభ్యులు యర్రా నాగరాజు, రాష్ట్ర మైనార్టీ కార్య నిర్వహణ కార్యదర్శి హమీదుల్ల,పరసా. జితేంద్ర, వెలికట్ల ప్రసాద్, కమ్మగంటి వెంకటేశ్వరరావు, చందన నారాయణరావు, తమ్మా. భీమయ్య, సీనియర్ నాయకులు యక్కల. మల్లేశ్వరరావు, కూనపు రెడ్డి రంగయ్య నాయుడు, పత్తిపాటి జయకృష్ణ ఉమ్మడి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కు వినియోగంపై అవగాహన

విశాలాంధ్ర-పెడన : ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించేందుకు గాను ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మొబైల్ ఎల్ఈడీ వాహనాన్ని పెడన నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి పి వెంకట రమణ శుక్రవారం సాయంత్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ ఆఫీసర్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ఎక్కువ మంది తమ ఓటు హక్కును వినియోగించుకునే విధంగా ప్రజలను చైతన్యవంతం చేయడమే లక్ష్యంగా ఈ ఎన్నికల ప్రచార వాహనాన్ని ప్రారంభించామన్నారు.ఈ ప్రచార వాహనం ద్వారా మారుమూల ప్రాంతాలకు సైతం వెళ్లి ఓటు హక్కు వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పెడన తహశీల్దార్ రాంబాబు, డిప్యూటీ తహసిల్దార్ పామర్తి పూర్ణచంద్రరావు, రెవిన్యూ ఇన్స్పెక్టర్ మణికుమార్ పట్టణ టౌన్ ప్లానింగ్ అధికారి ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు.

తహశీల్దార్ సునీల్ కుమార్ బాధ్యతలు

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: మండల కేంద్రమైన గుడ్లవల్లేరు స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో నూతన తహశీల్దార్‌గా మాత సునీల్ కుమార్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. సునీల్ కుమార్ గతంలో యలమంచిలి, అవనిగడ్డ మండలాలలో తహశీల్దార్ గా విధులు నిర్వహించారు. ప్రస్తుత సాధారణ ఎన్నికల నేపథ్యంలో గుడ్లవల్లేరు తహశీల్దార్ గా ఆయన నియమించబడ్డారు. ఈ సందర్భంగా గుడ్లవల్లేరు డిప్యూటీ తహశీల్దార్ కనకదుర్గమ్మ, రెవెన్యూ ఇన్స్పెక్టర్ షకీలా బేగం, సిబ్బంది, గ్రామ రెవెన్యూ అధికారులు, సర్వేయర్ లు ఆయనకు ఘన స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మండల పరిషత్ విస్తరణాధికారి దిలీప్ కుమార్, స్థానిక మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, పంచాయితీ కార్యదర్శులు తహశీల్దార్ సునీల్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు.

పది పరీక్షలకు 47 మంది గైర్హాజరు

విశాలాంధ్ర-కూచిపూడి: మొవ్వ మండలంలో జరుగుతున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో భాగంగా శుక్రవారం లెక్కల పరీక్షకు 47 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు మండల విద్యాశాఖ కార్యాలయ మురళీకృష్ణ తెలిపారు. రెగ్యులర్ విద్యార్థులు 551 మందికి 548 మంది హాజరు కాగా ముగ్గురు విద్యార్థులుగైర్హాజరుఅయినట్లుప్రైవేట్ విద్యార్థులు 107 మందికి 63 మంది హాజరై 44 మంది గైర్హాజరు అయినట్లుప్రకటించారు. ఈ పరీక్షలు కాజలో 70మంది, కోసూరు (ఓ ఎస్ ఎస్ సి) లో 107 మందికి 99 మంది, పెదసనగల్లు సెంటర్లో 80 మందికి 77 మంది, మొవ్వ 'ఏ' కేంద్రంలో 154 కి 137 మంది, బాబు' బి' కేంద్రంలో 132 మందికి 116 మంది, కూచిపూడి (ఓ ఎస్ ఎస్ సి) 66 మందికి 64 మంది, నిడుమోలు కేంద్రంలో 48 మంది పరీక్షలు రాశారు.

16 మంది విద్యార్థులు గైర్హాజరు

విశాలాంధ్ర-అవనిగడ్డ : 10 వ తరగతి పరీక్షలకు శుక్రవారం 617 మంది విద్యార్థులలకు గానూ 16 మంది గైహాజరయ్యారు. అవనిగడ్డలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల శ్రీ చైతన్య స్కూల్, ఎస్.ఆర్.ఐ వికాస్ స్కూల్స్‌లో 10 వ తరగతి పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. శుక్రవారం పరీక్షలు జరుగుతున్న లెక్కలు పేపర్‌కు మొత్తం 617 మంది విద్యార్థులకు గానూ 16 గురు విద్యార్థులు పరీక్షలకు గైహాజరైనట్లు ఎం.ఇ.ఒ ఎన్ శివశంకరరావు తెలిపారు. ఎస్.ఆర్.ఐ వికాస్ స్కూల్‌లో 230 మంది విద్యార్థులకు గానూ 227 మంది హాజరై ముగ్గురు గైహాజరు కాగా , శ్రీ చైతన్య స్కూల్176 మంది విద్యార్థులకు గానూ 174 మంది హాజరుకాగా, ఇరువురు గైహాజరు , ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 211 మంది విద్యార్థులకు గానూ 200 మంది విద్యార్థులు హాజరై 11 మంది గైహాజరైయ్యారు.

మిత్రధర్మాన్ని పాటిద్దాం: రాయపూడి

విశాలాంధ్ర-అవనిగడ్డ : కూటమిలో భాగంగా ప్రతి ఒక్కరూ మిత్ర ధర్మాన్ని పాటిస్తూ అభ్యర్థి విజయం కోసం శక్తి వంచన లేకుండా కృషి చేయాలని జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాలరావు అన్నారు. శుక్రవారం ఆయన తన నివాసంలో విలేకరులతో మాట్లాడుతూ 2024 సార్వత్రిక ఎన్నికల సందర్భంగా మచిలీపట్నం పార్లమెంట్ నియోజకవర్గం, అవనిగడ్డ నియోజక వర్గాన్ని జనసేన, టిడిపి, బిజెపి కూటమిలో భాగంగా జనసేనకు కేటాయించడం జరిగిందని ముందుగా జనసేన, తెలుగుదేశం, బిజెపి పార్టీల అధ్యక్షులకు అభినందనలు తెలిపారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం జనసేన, టిడిపి, బిజెపి పార్టీలు సంయుక్త ఆలోచనలు చేసి రాక్షస ప్రభుత్వాన్ని సాగనంపడం కోసం కూటమిగా ఏర్పడ్డారని అన్నారు. అవనిగడ్డ జనసేనకి టిక్కెట్ కేటాయిస్తే ఓడిపోతుందని కొంత మంది టిడిపి నేతలు ప్రచారం చేయడం భాదాకరం అన్నారు. మన కూటమిలో ఏవైనా చిన్న చిన్న సమస్యలు ఉన్నా సర్దుబాటు చేసుకుని పెద్ద మనస్సుతో జనసేన పార్టీకి అండగా నిలబడి పొత్తు ధర్మంలో భాగంగా ఆదినాయకులు సూచించిన అభ్యర్థిని గెలిపించుకుందాం అన్నారు. జనసేన పార్టీ రాష్ట్ర మత్స్యకార కార్యదర్శి లంకె యుగంధర్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఉస్మాన్ షరీఫ్, పిట్టల్లంక సర్పంచ్ కనగాల వెంకటేశ్వరరావు, జిల్లా సమన్వయ కమిటీ సభ్యులు చెన్నగిరి సత్యనారాయణ, అవనిగడ్డ, మోపిదేవి, కోడూరు, చల్లపల్లి మండల పార్టీ అధ్యక్షులు గుడివాక శేషుబాబు, పూషడపు రత్నగోపాల్, మర్రె గంగయ్య, షోడగం విమల కృష్ణ, ఎం.పి.టి.సిలు బొప్పన బాబు, కటికల వసంత కుమార్, పంచాయితీ వార్డు సభ్యులు సాయి భార్గవ్, అవనిగడ్డ మండల కార్యవర్గ పార్టీ ఉపాధ్యక్షులు తుంగల నరేష్, పట్టణ కమిటీ ఉపాధ్యక్షులు ఆళ్ళమళ్ళ చందు బాబు, పట్టణ పార్టీ కార్యదర్శి అన్నపరెడ్డి ఏసుబాబు లతో పాటు పలువురు పాల్గొన్నారు.

మైలవరం టీడీపీలో వెల్లివిరిసిన 'వసంతం'

విశాలాంధ్ర - మైలవరం : మైలవరంలో వసంతం వెల్లివిరిసింది తెలుగుదేశం పార్టీ శుక్రవారం విడుదల చేసిన మూడో జాబితాలో మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ కు మైలవరం సీటును కేటాయించింది దీంతో మైలవరం అభ్యర్థిగా వసంత కృష్ణ ప్రసాద్ రెండోసారి పోటీలో ఉండి తన అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు గత కొన్ని రోజులుగా మైలవరం టిడిపి సీటు అటు దేవినేని ఉమామహేశ్వరరావు ఇటు వసంత కృష్ణ ప్రసాద్ ల మధ్య దోబూచులాడింది చివరకు ఎట్టకేలకు వసంత కృష్ణ ప్రసాద్ ని మైలవరం టిడిపి సీటు వరించింది దీంతో టిడిపి క్యాడర్ లో ఏర్పడిన గందరగోళానికి ఎట్టకేలకు తెరపడింది 2019 ఎన్నికలలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుండి ఎమ్మెల్యేగా ఎన్నికైన వసంత కృష్ణ ప్రసాద్ ఇటీవల ఆ పార్టీలో ఇమడలేక టిడిపి తీర్థం తీసుకున్న విషయం తెలిసిందే ఆయనతోపాటు నియోజకవర్గంలో అనేకమంది వైసీపీ ను వీడి టిడిపి తీర్థం తీసుకున్నారు. అయితే మైలవరం సీటు తనకే రానుందని వసంత చెప్పడంతో ఇప్పటివరకు ఆ సీటుపై ఆశ పెంచుకున్న మాజీ మంత్రి దేవినేని ఉమా పార్టీ అధినాయకత్వం వద్ద ఈ సీటు తనకే ఇవ్వాలని పట్టుబట్టడంతో పాటు నియోజకవర్గంలో పలు గ్రామాలలో విస్తృతంగా పర్యటించారు,

విచారణ వాయిదా వేసిన అధికారులు

విశాలాంధ్ర-అవనిగడ్డ : ప్రభుత్వ ఖజానాకు గండి. విద్యార్థుల కష్టాన్ని దోచుకున్న అధ్యాపకులు అన్న వార్త సమాచార హక్కు చట్టం ద్వారా వెలుగులోనికి వచ్చిన విషయాలను ఈ నెల 11 వ తేదిన ప్రచురితమైంది. సమాచార హక్కు చట్టం ద్వారా విజయవాడకు చెందిన రామాంజనేయులు సమాచారం కోరితే పొంతనలేని సమాచారం అందించడంతో స్పందనలో పెట్టగా, ఆర్.జె.డి ఈ నెల 22 వ తేదిన విచారణకు వస్తున్నట్లుగా నోటీసులు అందచేశారు. అయితే విచారణ ఈ నెల 27 కు వాయిదా వేస్తూ ఉన్నత అధికారులు నోటీలు జారీ చేశారు. ఈసారి అయిన విచారణ పారదర్శకంగా జరుగుతుందా లేదా అన్న అనుమానాలు వ్యక్తం అవుతుండగా ఈసారి విచారణ జరగకపోతే లోకాయుక్తను ఆశ్రయించనున్నట్లు పిటీషనర్ రామాంజనేయులు విలేకరులకు శుక్రవారం తెలిపారు.

సమస్యాత్మక గ్రామాల్లో పోలీసుల కవాతు

విశాలాంధ్ర - గూడూరు: జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి ఐపీఎస్ ఆదేశాల మేరకు బందరు సబ్ డివిజన్ గూడూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు సమస్య ఆత్మక ప్రాంతాలలో కేంద్ర సాయుధ బలగాలతో కలిసి బందరు డిఎస్పి మహమ్మద్ అబ్దుల్ సుభాన్ పర్యవేక్షణలో డిటిసి డిఎస్పి రమేష్ , ఇన్స్పెక్టర్లు సబ్ ఇన్స్పెక్టర్లు సిబ్బంది అందరూ కలిసి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు.మండలంలోని మల్లవోలు, ఐదుగుళ్లపల్లి, పోలవరం గ్రామాల్లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. రాజ్యాంగం ద్వారా ప్రజలకు సంక్రమించిన ఓటు హక్కును ప్రజలు స్వేచ్ఛగా వినియోగించుకుంటూ ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా ప్రజలకు జరగబోనున్న సార్వత్రిక ఎన్నికలు గురించి అవగాహన కల్పించారు. ప్రజల్లో ఉన్న భయాందోళనను పోగొట్టి, రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా, నిష్పక్షపాత, పారదర్శకమైన ఎన్నికల లక్ష్యంగా ప్రశాంత వాతవరణం కల్పించడమే పోలీసుల ధ్యేయమని ప్రజల్లో భరోసా కల్పించారు.

కొనసాగుతున్న ఓపెన్ ఇంటర్ పరీక్షలు

విశాలాంధ్ర-కూచిపూడి: మండల కేంద్రమైన మొవ్వ శ్రీ మండవకనకయ్య జిల్లా పరిషత్ హై స్కూల్ , మొవ్వ క్షేత్రయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఓపెన్ ఇంటర్మీడియట్, మొవ్వ హోలీ స్పిరిట్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో ఓపెన్ పదవ తరగతి పరీక్షలు కొనసాగుతున్నాయి పోలీస్ బందోబస్తు మధ్య నిర్వహించే ఈ పరీక్షలకు హోలీ స్పిరిట్ లో 450 మంది పదవ తరగతి విద్యార్థులు, హైస్కూల్లో 350 మంది, జూనియర్ కళాశాలలో 183 మంది ఇంటర్.పరీక్షలు రాస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

యువత భవిత చిదిమేస్తున్న వైసీపీ డ్రగ్ మాఫియా: కొల్లు

విశాలాంధ్ర బ్యూరో-మచిలీపట్నం: బందరు అసెంబ్లీ కూటమి అభ్యర్థి కొల్లు రవీంద్ర తన నివాసం నుంచి విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ఒకప్పుడు పరిశ్రమలకు కేంద్రమైన ఆంధ్రప్రదేశ్ నేడు జగన్ పాలనలో డ్రగ్స్ దిగుమతికి నంబర్ 1 స్థానం లో నిలబడింది. కంటైనర్ లలో భయంకరమైన మత్తు పదార్థాలు లభ్యం అయ్యాయని, 25 వేల కిలోల డ్రగ్స్ 50 వేల కోట్ల విలువైనవి, ఆంధ్ర కి కంటైనర్ లో తీసుకురావడం సామాన్య విషయం కాదన్నారు. యువత భవిత కు ఈ డ్రగ్స్, మత్తు పదార్థాలు అత్యంత ప్రమాదకరం అన్నారు. కల్తీ మద్యం , పనికి రాని బూమ్ బూమ్ బ్రాండ్ ల వల్ల, అక్రమ మద్యం వల్ల ఆంధ్రప్రదేశ్ పరిస్థితిని ఏ దిశకు తీసుకెళ్తున్నారు జగన్ జీ అన్నారు. విజయసాయి రెడ్డి, జగన్ కలిసి ఇలాంటి అరాచక పనులు చేయడం సబబా అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రికి, విజయ సాయి రెడ్డి కి, కూనం పూర్ణచంద్ర రావు లకి , బ్రెజిల్ కి వీటన్నింటికీ వీరికి ఉన్న సంబంధ బాంధవ్యాలు ఏమిటి? అని కొల్లు రవీంద్ర ప్రశ్నించారు. తాడేపల్లి ప్యాలెస్ కి, ముఖ్యమంత్రికి సంభంధాలు లేవా? అని ప్రశ్నించారు. ఈ నెల 16 న ఈ తంతు జరిగితే 20 వరకు గోప్యం గా ఎందుకు ఉంచవలసి వచ్చింది అన్నారు. ఇంత తంతు చేసి చంద్ర బాబు పై, లోకేష్ పై, చంద్రబాబుకి సపోర్ట్ చేసే పార్టీ ల పై బురద చల్లడం సిగ్గు చేటు అన్నారు. ఈ కుట్రలో భాగస్వాములు బయటకు వస్తారన్నారు. డ్రగ్ రాకెట్ లో మీ ప్రమేయం బయట పెడతాం అన్నారు. రాష్ట్రం లో అల్లర్లు సృష్టించదానికే ఇంత భారీ స్థాయిలో కుట్ర జరిపారన్నారు. ముఖ్యమంత్రి ప్రమేయం లేకుండా ఇవి జరుగుతాయా? అన్నారు. భారత దేశ చరిత్ర లో మొట్ట మొదటి సారిగా డ్రగ్స్ సరఫరా జరిగిందన్నారు. మీరు, మీ పుత్రుని చాటున బందరు చుట్టు పక్కల చేస్తున్న అరాచక పనుల్లో, యువత ను నిర్వీర్యం చేయడంలో మీ హస్తం లేదా? అని పేర్ని నానికి చురకలు వేశారు.బందరు నియోజకవర్గం లో వాలంటీర్ లను వాడుకోవడం వాస్తవం కాదా అని రవీంద్ర అన్నారు. జగన్ పక్షాన దొంగల్లా ఉంటారో, చంద్రబాబు పక్షాన రాజుల్లా బతుకుతారో! ఆలోచించుకోండి, అంటూ వాలంటీర్ లకు సూచించారు. స్టీల్ ప్లాంట్ అటకెక్కింది.రుషికొండ కి గుండు కొట్టారు ఈ ముఖ్యమంత్రి అని చురకలు వేశారు. డ్రగ్స్ కి కేంద్రంగా రాష్ట్రాన్ని మార్చారన్నారు.

గ్రామపంచాయతీ కార్యాలయం-యండకుదురు

టెండరు ప్రకటన తేదీ: 21-03-2024

కృష్ణాజిల్లా ఘంటశాల మండలం, యండకుదురు గ్రామ పంచాయతీనందు ఈ దిగువ తెల్పిన షెడ్యూలు దాఖలా పనులు కాంట్రాక్టు లేబరు పద్ధతిపై **ది.1-4-2024 నుండి ది. 31-03-2025** వరకు చేయుటకుగాను టెండర్లు పిలువటమైనది. సీల్డుటెండర్లును **ది.26-03-2024 వ తేదీ ఉదయం గం॥11.00 లకు** గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద కార్యదర్శిచేగాని, లేదా వారి అనుమతి పొందిన వారిచేగానీ స్వీకరించి, అదేరోజు **మధ్యాహ్నం 12.00 గం॥లకు** హాజరైన టెండరు దారుల సమక్షంలో తెరవబడును. ఆసక్తిగలవారు సంబంధిత ధరావతు చెల్లించి టెండర్లు దాఖలు చేసుకొనవలెను.

వ.నెం	పోస్టు వివరములు	వ్యక్తులు	టెండరు కాలము	ధరావత్తు
1.	ఓహెచ్ఎస్ఆర్ ట్యాంక్ ఆపరేటర్	01	ది.01-04-2024 నుండి 31-03-2025 వరకు	రూ.1,000 లేదా తత్సమానమైన హామీ పత్రం
2.	పారిశుద్ధ్య నిర్వహణ సౌకర్యాల పనులు	01	ది.01-04-2024 నుండి 31-03-2025 వరకు	రూ.1,000 లేదా తత్సమానమైన హామీ పత్రం

గమనిక : షరతులు, వివరములకు కార్యాలయం పనిచేయు వేళలలో తెలుసుకొనవలెను.

సం/- యార్లగడ్డ శివరామప్రసాద్
కార్యదర్శి, యండకుదురు

కేశినేని చిన్నికి శుభాకాంక్షలు

విశాలాంధ్ర-ఏ కొండూరు: కేశినేని శివనాథ్(చిన్ని)కు విజయవాడ పార్లమెంటరీ అభ్యర్థిగా ప్రకటించినందు కుగాను మండల టీడీపీ అధ్యక్షుడు గడ్డి కృష్ణారెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భవిష్యత్తులో టిడిపి అధికారంలోకి రాబోతుందని సూపర్ సిక్స్ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లామని అన్నారు. టిడిపి అధికారం రావడమే లక్ష్యంగా ప్రతి ఒక్క నాయకుడు కార్యకర్త పని చేయాలని ఆయన అన్నారు. మాజీ ముఖ్యమంత్రి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఈ రాష్ట్ర అభివృద్ధి కోసం తపన పడుతున్నారని, ఈ రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలన్న టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రావాలని ఆయన అన్నారు. తిరువూరు నియోజకవర్గంలో టిడిపి అభ్యర్థి కొలికపుడి శ్రీనివాస్‌ను విజయవాడ పార్లమెంటరీ అభ్యర్థి కేశినేని చిన్నిలను అత్యధిక మెజార్టీతో గెలిపించి చంద్రబాబుకు బహుమతిగా ఇవ్వాలని అయన ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ అలవాల రమేష్ రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి వనపర్ల డేవిడ్ రాజు తదితరులు పాల్గొన్నారు

చిన్ని ఎంపీ సీటు ప్రకటనపై హర్షం

విశాలాంధ్ర- నందిగామ: మే 13వ తేదీన జరగనున్న ఎన్నికల్లో తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి విజయవాడ పార్లమెంట్ అభ్యర్థిగా కేశినేని శివనాథ్‌ను (చిన్ని) ప్రకటించడం పట్ల నందిగామ మండల టిడిపి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. మండల ఏటిపట్టు నాయకులు మన్నే కళావతి, తోట నాగమల్లేశ్వరావు, చెరుకూరు హైమారావ్, గాడి పత్తి శ్రీనివాస రావు, చెరుకూరు సాంబశివరావు, వడ్డెల్లి సాంబశివరావు, మన్నేపల్లి వినయ్ కుమార్, ఉప్పుకుందూరు గురు ప్రసాద్, జంగాల శ్రీనివాసరావు, వేల్పుల బిక్షాలు, షేక్ షాబ్జాన్, పలు గ్రామాల జనసేన, బిజెపి నాయకులు కేశినేని శివనాథ్‌ను కలిసి శుభాకాంక్షలు తెలుపుతూ మిఠాయిలు పంపిణీ చేశారు. ఆయన విజయమే ధ్యేయంగా కలిసికట్టుగా పనిచేస్తామని తెలిపారు.

అమ్మవారికి శ్రీరామ్ తాతయ్య పూజలు

విశాలాంధ్ర - పెనుగంచిప్రోలు : మండలంలోని లింగగూడెం గ్రామంలో శ్రీశ్రీజగదాంబ మాత (మేరామ్మ అమ్మవారు) ప్రతిష్ట మహోత్సవంలో టిడిపి జాతీయ కోశాధికారి, జగ్గయ్యపేట నియోజకవర్గ టిడిపి, బిజెపి, జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పాల్గొని పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాల బందోబస్తు పై సూచనలు

విశాలాంధ్ర-గంపలగూడెం: ప్రసిద్ద పుణ్య క్షేత్రం గంపలగూడెం మండలం నెమలి శ్రీ వేణుగోపాల స్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా దేవాలయం వద్ద బందో బస్తు ఏర్పాట్లు ఏ విధంగా చేయాలి అనే విషయం పై మైలవరం సర్కిల్ పరిధి లోని పోలీస్ అధికారులకు సూచనలిస్తున్న విజయవాడ డిప్యూటీ పోలీస్ కమిషనర్ కంచి శ్రీనివాసరావు. పాల్గొన్న ఆలయ అసిస్టెంట్ కమిషనర్ నూతక్కి. సాంబశివరావు,మైలవరం ఏసిపి మురళి మోహన్, తిరువూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ షేక్. నభి,స్థానిక ఎస్సై శ్రీనివాస్ ,సర్కిల్ పరిధిలోని పలువురు ఎస్సై లు, సిబ్బంది పాల్గొన్నారు.

ఉచిత మెగా వైద్య శిబిరం

విశాలాంధ్ర - తిరువూరు : ఆస్టర్ రమేష్ అమరావతి హాస్పిటల్స్ ఆధ్వర్యంలోఈ నెల 24వ తేది ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నాం 2 గంటల వరకు హాస్పిటల్ ప్రాంగణం నందు ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు హాస్పిటల్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్.పావులూరి శ్రీనివాసరావు తెలియచేశారు. ఈ వైద్య శిబిరంలో గుండె జబ్బులు,చిన్న పిల్లల గుండె జబ్బులు,మెదడు,నరముల వ్యాధులు, వెన్నెముక, జీర్ణకోశ, షుగర్, థైరాయిడ్, ఊపిరితిత్తుల వ్యాధులు,కీళ్ల వాత వ్యాధులకు అనుభవజ్ఞులైన సూపర్ స్పెషాలిటీ వైద్య నిపుణులు పాల్గొంటారనన్నారు. బి.పీ,షుగర్,ఈ.సీ.జీ,గుండె స్కానింగ్,ఊపిరితిత్తుల పరీక్ష,లివర్ ఫైబ్రో స్కాన్ పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తారని ఈ అవకాశాన్ని తిరువూరు పరిసర ప్రాంత ప్రజలు వినియోగించు కోవలిసినదిగా డాక్టర్.పావులూరి శ్రీనివాస రావు తెలియచేశారు.

నేడు జర్నలిస్టుల కోర్కెల దినం

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : ఐజేయూ పిలుపుమేరకు విప్లవ కిషోరం షహీద్ భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా శనివారం ఉదయం 10.30 గంటలకు గాంధీనగర్ లోని ప్రెస్ క్లబ్ వద్ద జర్నలిస్టుల కోరికల దినం జరపాలని నిర్ణయించడం జరిగిందని ఏపీయూడబ్ల్యూజే, విజయవాడ యూనిట్, ప్రెస్ క్లబ్ కమిటీల పభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. జర్నలిస్టుల సమస్యలను రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రణాళికలో చేర్చాలని, మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని, వర్కింగ్ జర్నలిస్టుల వేతన సవరణకై వేజ్ బోర్డు ను నియమించాలని, జర్నలిస్టుల భద్రతకు ప్రత్యేక చట్టం చేయాలని, ఇళ్ళ స్థలాలు మంజూరు చేయాలని, రిటైర్డ్ జర్నలిస్టులకు పెన్షన్ మంజూరు చేయాలని, డిమాండ్ చేస్తూ ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. అనంతరం ముఖ్య రాజకీయ పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థులకు మెమోరాండం అందజేయాలి. కావున ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు అందరూ ఈ కార్యక్రమానికి హాజరై జయప్రదం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

సమర్ధవంతంగా ఎన్నికల నియమావళి అమలు: కలెక్టర్

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి సమర్ధవంతంగా అమలు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు తెలిపారు. రాష్ట్ర సచివాలయం నుంచి ఎన్నికల అధికారి ముకేష్ కుమార్ మీనా శుక్రవారం నిర్వహించిన వీడియోక ఆన్షరెన్సుకు స్థానిక కలెక్టర్ కార్యాలయం నుంచి కలెక్టర్, జేసీ డా.సంపత్‌కుమార్; నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ జిల్లాలో ఎంసీసీ సరళితో పాటు వివిధ అంశాలను వివరించారు. అధికారులు సమన్వయంతో పని చేస్తూ ఎంసీసీని పటిష్టంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో 42 ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు, ఎంపీడీవో, మున్సిపల్ కమిషనర్లుతో కూడిన 30 ఎంసీసీ బృందాలు పని చేస్తున్నట్లు తెలిపారు. సీ విజిల్ ద్వారా మార్చి 21 వరకు 109 ఫిర్యాదులు వచ్చాయని, సీ విజిల్ ద్వారా వచ్చే ఫిర్యాదుల సత్వర పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో డీఆర్‌వో శ్రీనివాసరావు, ఆర్‌డీవోలు భవానీశంకర్, మాధవి, క ఏఆర్‌సీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కిరణ్‌మయి పాల్గొన్నారు.

ఫిర్యాదుల పరిష్కార నాణ్యతపై దృష్టి సారించాలి

జిల్లాలో ఎన్నికలు నిష్పక్షపాతంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్వహిం చేందుకు ప్రణాళిక ప్రకారం ఏర్పాట్లు చేయటంతో పాటు సీ విజిల్, 1950 హెల్ప్‌లైన్, నేషనల్ గ్రీవెన్స్ సర్వీస్ పోర్టల్, కలెక్టర్ కంట్రోల్ రూం నెంబర్ ద్వారా వచ్చే ఫిర్యాదుల పరిష్కార నాణ్యతపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు రిటర్నింగ్ అధికారులకు సూచిం చారు. కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్, జేసీ డా.సంపత్ కుమార్, నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, రిటర్నింగ్; నోడల్ అధికారులతో శుక్రవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు, ఫిర్యాదుల స్వీక రణ, పరిష్కారం, నివేదికల సమర్పణ, పోలింగ్ అధికా రులు, సిబ్బంది శిక్షణ, పోస్టల్ బ్యాలెట్ తదితర అంశా లపై చర్చించారు. నియోజక వర్గాల వారీగా చేస్తున్న ఏర్పాట్లుపై చర్చిచి ప్రతి విషయంలో ఎక్కడా ఎలాంటి పొరపాట్లుకు తావులేకుండా తీసుకోవాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియను విజయవంతం చేయటంలో అధికారులు, సిబ్బందికి ఇచ్చే నాణ్యమైన శిక్షణ కీలకమని, ఇప్పటికే వివిధ దశల్లో ఎన్నికల అధికారులకు శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. ఈ సమావేశంలో డీఆర్‌వో శ్రీనివాసరావు, ఆర్‌డీవోలు భవానీశంకర్, రవీంద్ర, మాధవీ, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ వెంకటేశ్వర్లు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కిరణ్‌మయి, నోడల్ అధికారులు శ్రీనివాసరావు, రజనీకుమారి పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధే ప్రధమ కర్తవ్యం: కేశినేని

విశాలాంధ్ర-విజయవాడ: పార్లమెంట్ నియోజకవర్గ సగటు మనిషి సంక్షేమం, అభివృద్ధే తన ప్రధమ కర్తవ్యం అని జనసేన, బీజేపీ బలపర్చిన విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గ టీడీపీ ఎంపీ అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. తెలుగుదేశం పార్టీ విజయవాడ ఎంపీ అభ్యర్థిగా కేశినేని శివనాథ్ పేరును శుక్రవారం ప్రకటించింది. ఈ సందర్భంగా గురునానక్ కాలనీ విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో కేశినేని శివనాథ్ విలేకర్ల సమావేశంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శివనాథ్ మాట్లాడుతూ... తనపై నమ్మకం వుంచి టిక్కెట్ కేటాయించిన చంద్రబాబు నాయుడుకి, యువనేత లోకేష్‌కి శిరస్సు వంచి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. విజయవాడకి ఎంపీలుగా చేసిన చాలా మంది ప్రజల కోసం ఏమి చేయలేదన్నారు. తనకు ఇచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటానని, పార్టీ బలోపేతానికి కృషి చేయటమే కాకుండా విజయవాడ పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాల్లో బీజేపీ, టీడీపీ, జనసేన కూటమి అభ్యర్థులను గెలిపించి చంద్రబాబుకి గిఫ్ట్‌గా అందిస్తానన్నారు. ఆటోనగర్‌లోని ఆటోమొబైల్ రంగంలో దాదాపు 70 వేల మంది పని చేస్తున్నారు. వీరంతా టెక్నాలజీ అప్ గ్రేడేషన్ విషయంలో చాలా వెనకబడి ఉన్నట్లు లోకేష్ దృష్టికి కూడా తీసుకువెళ్లటం జరిగిందన్నారు. వీరందరికి స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్స్ ఏర్పాటు చేసి టెక్నికల్‌గా వారికి శిక్షణ ఇప్పించి ముందుకి తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు. గత రెండేళ్లుగా సేవకార్యక్రమాలు చేస్తున్న నాకు ఏడు నియోజక వర్గాల్లోని ఇన్ చార్జులు, కార్యకర్తలు అండదండగా వున్నారని చెప్పారు. జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్‌కి ఎక్కడ తగ్గాలో కాదు...ఎక్కడ నెగ్గాలో తెలుసు.. సీట్ల విషయం తగ్గినా.... తెలుగుతమ్ముళ్ల హృదయాలను గెలుచుకునే విషయంలో నెగ్గారు. రాష్ట్రంలో చంద్రబాబు, దేశంలో మోదీ రావాలని ఆకాంక్షించారు. బీజేపీ, జనసేన, టీడీపీ నాయకులు కార్యకర్తలు కలిసి చంద్రబాబుని ముఖ్యమంత్రిగా గెలిపించాలని కోరారు. తన కుటుంబం ఆటోమొబైల్ రంగంలో నిలబడిందంటే విజయవాడ ప్రజలే కారణమని, వారి రుణం తప్పకు తీర్చుకుంటానని తెలిపారు. విజయవాడ ఆటోనగర్ లోని ఆటోమొబైల్ రంగంతో పాటు... ట్రాన్స్ పోర్టర్ రంగాన్ని కూడా అభివృద్ధి చేసి లారీ ఓనర్స్ సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. నందిగామ, జగ్గయ్యపేట నియోజకవర్గాల్లో కృష్ణనది పక్కనే వున్నా...తాగునీటి సమస్య తీవ్రంగా వుందన్నారు. ఆ సమస్య తీర్చేందుకు కృషి చేస్తానన్నారు. డ్రైనేజీ సిస్టమ్ సరిగా లేదన్నారు. అనేక మండలాల్లోని ఎత్తిపోతల పథకాలు ఆగిపోవటంతో పంట పొలాలకు సాగునీరు అందక రైతుల నష్టపోతున్నారని తెలిపారు. తాగునీరు- సాగునీరు సమస్యను పరిష్కరిస్తానని స్పష్టం చేశారు. అలాగే జగ్గయ్యపేటకు రైలు కనెక్టవిటీ పెంచి ఇండస్ట్రీయల్ కారిడర్‌గా దెవలప్ చేస్తానన్నారు. తిరువూరులో కిడ్నీ బాధితుల కోసం డయాలసిస్ సెంటర్స్ ఏర్పాటు చేస్తానని, సురక్షిత తాగు నీరు అందించే ఏర్పాట్లు చేస్తానని తెలిపారు. వెనుగడప బ్రిడ్జ్ నిర్మిస్తాం అన్నారు. మహిళలకు టెక్స్‌టైల్స్ ఇండస్ట్రీతో మాట్లాడి స్వయం ఉపాధి కింద జీవనోపాధి కల్పిస్తాం అన్నారు. సమావేశంలో మాజీ ఫ్లోర్ లీడర్ యరబోతు రమణ రావు, టీఎస్‌టీయూసీ రాష్ట్ర అధ్యక్షులు గొట్టుముక్కల రఘురామరాజు, ఎన్టీఆర్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు సొంగా సంజయ్ వర్మ, మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఫతావుల్లా, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ముస్లింల అభివృద్ధి అడ్డుకోవటానికే టీడీపీ కూటమి: ఆసిఫ్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ముస్లిం మైనార్టీల అభివృద్ధిని అడ్డుకోవటానికే టీడీపీ కూటమి ఏర్పడిందని వైసీపీ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఆసిఫ్ అన్నారు. భవానీపురం పోలీసు కాలనీలోని మస్జిద్ సిద్దికే అక్బరయాలో గురువారం జరిగిన ఇఫ్తార్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్‌ను స్వీకరించారు. అనంతరం ప్రార్ధనల్లో పాల్గొన్నారు. మసీదు బయట ఆయనను కలిసిన మీడియాతో మాట్లాడారు టీడీపీ కూటమికి ముస్లిం మైనార్టీలు పూర్తిగా వ్యతిరేకమన్నారు. ముస్లిం మైనార్టీలను అణిచివేసే లక్ష్యంతోనే టీడీపీ కూటమి రానున్న ఎన్నికల్లో పోటీ చేస్తుందన్నారు. ముస్లింల రిజర్వేషన్ల రద్దు, ముస్లిం సంక్షేమం రద్దు అజెండాతో బీజేపీ, జనసేన కూటమి తెలంగాణాలో పని చేశాయన్నారు. ఆ పార్టీలతో నేడు ఏపీలో టీడీపీ పొత్తు పెట్టుకొని ఎన్నికల్లో పాల్గొంటుందన్నారు. ముస్లిం మైనార్టీలకు వ్యతిరేకంగా ఉన్న ఈ కూటమికి తగిన బుద్ధి చెప్పాలన్నారు. దేశంలో రాజ్యాంగం వివరిస్తున్న లౌకిక వాదానికి తూట్లు పొడిచే ఈ విధమైన కూటమిని తరిమికొట్టాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. రానున్న కాలంలో ఈ విధమైన కూటమి వలన దేశానికి ప్రమాదమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వక్ఫ్‌బోర్డు ఛైర్మన్ గౌస్‌మొహిద్దీన్, పార్టీ మైనార్టీ సెల్ నగర అధ్యక్షులు నాహిద్, స్థానిక కార్పొరేటర్ పడిగపాటి చైతన్య, అంతజుమన్ కార్యదర్శి బషీర్, నాయకులు అమనుల్లా. బాజీ బాబా, సుభాని, యునస్, గౌసి, కాజా, అలీ, అజీజ్, జీఎంసీ అత్తాఫ్, లలితబాషా, నజీర్, కరిముల్లా, గాలీబ్ తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి: సీఐ

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): సైబర్ నేరాల పై అప్రమత్తంగా ఉండాలని సైబర్ క్రైమ్ సీఐ శివాజీ అన్నారు. శుక్రవారం విజయవాడ గుణదలలోని రోటరీ క్లబ్ ఫంక్షన్ హాల్‌లో రోటరీ క్లబ్ ఆఫ్ విజయవాడ శ్రీదుర్గా, విజయవాడ సెంట్రల్ సంయుక్తంగా ఆధ్వర్యంలో సైబర్ నేరాల పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శివాజీ మాట్లాడుతూ పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానంతో సైబర్ నేరాలు సైతం అదేవిధంగా పెరిగిపోయాని వాటిపై ప్రజల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. స్మార్ట్ ఫోన్‌ల వాడకం విపరీతంగా పెరిగిపోయిందన్నారు. దీంతో సైబర్ నేరగాళ్ల తప్పుడు లింక్‌లు పంపి డబ్బులను మనకు తెలియకుండానే కాజేస్తారన్నారు. అంతేకాక సోషల్ మీడియాలో పెట్టే ఫోటోలను మార్ఫింగ్ చేసి కొంత మంది ఆకతాయిలు బ్లాక్‌మెయిలింగ్‌కు పాల్పడుతున్నారన్నారు. అందుకే స్మార్ట్‌ఫోన్ వాడేవారంతా అప్రమత్తంగా ఉండాలన్నారు. కష్టపడి సంపాదించి బ్యాంకులో భద్రంగా ఉంటుందని దాచుకున్న ఖాతాదారులు తమ బ్యాంకు వివరాలు, ఓటీపీ నంబర్లను అపరిచితులకు చెప్పి తమ సొమ్ము పోగొట్టుకుంటారని అన్నారు.
అపరిచితులు, ఇతరలెవరికి ఓటీపీ, ఇతర వ్యక్తిగత సమాచారాన్ని ఇవ్వొద్దని కోరారు. ఈ సదస్సులో రోటరీ క్లబ్ అధ్యక్షులు, కార్యదర్శులు పూర్వపు రోటరీ జిల్లా అసిస్ట్ గవర్నర్‌లు, జిల్లా సహాయ గవర్నర్లు తదితరులు పాల్గొన్నారు.

డయల్ యువర్ సీపీకి 8 ఫిర్యాదులు

విశాలాంధ్ర-విజయవాడ (క్రైమ్): డయల్ యువర్ సీపీకి 08 ఫిర్యాదు అందాయి. ప్రతి శుక్రవారం నిర్వహించే డయల్ యువర్ సీపీ కార్యక్రమంలో సీపీ కాంతి రాణా 8 ఫిర్యాదుల స్వీకరించారు. ఇందులో ట్రాఫిక్ సమస్యలు, అసాంఘిక శక్తులు, కుటుంబ కలహాలు, ఆర్ధిక నేరాలు, సివిల్ వివాదాలు సంబంధించి ఫిర్యాదు వచ్చాయి. సంబంధిత ఎస్‌హెచ్‌వోలకు ఈ సమస్యలను చట్టపరిధిలో పరిష్కారించాలని సీపీ కాంతి రాణా అదేశించారు. డయల్ యువర్ సీపీకి 0866-2490613కు ప్రజలు తమ సమస్యలను తెలియజేవచ్చు,

జియోగ్రాఫికల్ ఇండికేషన్ జీఐ ఫెస్టివల్ ప్రారంభం

విశాలాంధ్ర-విజయవాడ: జియోగ్రాఫికల్ ఇండికేషన్ జీఐ ఫెస్టివల్ శుక్రవారం విజయవాడలో ప్రారంభమైంది. స్థానిక సిద్ధార్థ ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో కేంద్ర ప్రభుత్వ ప్రతినిధి జీఐ కోఆర్డినేటర్ భారత్ మహోత్సవ నెంబర్ గణేష్ ఆధ్వర్యంలో కేఎల్ యూనివర్సిటీ వారు ఏర్పాటు చేసిన జీఐ ఫెస్టివల్‌ను యూనివర్సిటీ సెక్రటరీ కోనేరు కాంచన లత ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ దక్షిణ భారతదేశంలో మొట్టమొదటి సారిగా విజయవాడలో జియోగ్రాఫికల్ ఇండికేషన్ జీఐ ఫెస్టివల్ కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించబడుతుందన్నారు. దేశవ్యాప్తంగా ఇప్పటివరకు 10 నగరాల్లో జరిగిన జీఐ ట్యాగ్ కలిగివున్న నాణ్యత గుర్తింపు కలిగిన వస్తువులు మాత్రమే ఈ ప్రదర్శనలో ఉంచడం జరుగుతుందన్నారు. విజయవాడలో మార్చి 22, 23, 24 వ తేదీల్లో జీఐ ట్యాగ్ ఉన్న వస్తువులు మాత్రమే 70కి పైగా స్టాల్స్ లో దేశం నలుమూలల నుండి ఈ ప్రదర్శనలు ఉంచుతున్నామని చెప్పారు. ఫ్యాషన్ పోటీలు దేశీయ ఆధారితమైన జీఐ ట్యాగ్ వస్తువులతో నిర్వహించాలని ఆదేశాలని, మిస్టర్ , మిస్సెస్, కిడ్స్, మిస్ ఫ్యాషన్ పోటీలు నిర్వహించేందుకు మన భారతదేశానికి చెందిన దుబాయ్ ఫ్యాషన్ టెక్నాలజీ లో ఉన్న మిస్సెస్ అనిసా బేగం పాల్గొంటున్నారని చెప్పారు. అలేఖ్య మిసెస్స అమరావతి , సామాజికవేత్త హిమబిందు, స్వాతి.కె (ప్రాచీన కళా కేంద్ర స్టేట్ అడ్మినిస్ట్రేషన్), పాల్గొని వారి కార్యక్రమాల వివరాలలో భాగంగా 23వ తేదీ కొన్ని నృత్యాలు, కళాబృందలతో నృత్యాలు, స్టోరీ రైటింగ్స్ పోటీలు, ఆర్టిస్టులకు ప్రాచీన కళల చిత్రాలపై పోటీలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ముఖ్యంగా కల్చరల్ నైట్స్, దేశీయ ఫ్యాషన్ షోని జాగ్నాస సీఈవో గాయత్రి, శ్రీదేవి ఈ కార్యక్రమ కన్వీనర్ కే రాఘవరావు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆర్గనైజర్స్ ఆపిల్ హాస్పిటల్స్ రాజశేఖర్, వెల్నెస్ కోచ్ అనిత పాల్గొన్నారు.

సెంట్రల్‌లో ఎలక్షన్స్ గ్రీవెన్స్ సెల్

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : సెంట్రల్ నియోజకవర్గం ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదులకు ప్రత్యేక వాట్స్ అప్ నంబర్ 9959090025(ఎలక్షన్స్ గ్రీవెన్స్ సెల్) ఏర్పాటు చేసినట్లు ఆ నియోజకవర్గం రిటర్నింగ్ ఆఫీసర్, నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదులను మాత్రమే ప్రజలు వాట్స్ అప్ ద్వారా ఈ హెల్ప్ లైన్ 9959090025కు ఫిర్యాదులు చేయవచ్చని తెలిపారు. ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించిన వెంటనే కమాండర్ కంట్రోల్ రూమ్‌లో సిబ్బంది ఆ ఫిర్యాదును సంబంధిత ఎన్నికల అధికారులకు పంపి సత్వర పరిష్కారాన్ని అందిస్తారన్నారు. ఈ హెల్ప్ లైన్ ద్వారా ప్రజలు ఎన్నికలకు సంబంధించిన వారి ఫిర్యాదులను నిస్సంకోచంగా ఫిర్యాదు చేయాల్సిందిగా ఆయన కోరారు.

టాటా ఏఐఏ లైఫ్ నుంచి రైజింగ్ ఇండియా ఫండ్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): భారతదేశంలోని ప్రముఖ జీవిత బీమా సంస్థల్లో ఒకటైన టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ (టాటా ఏఐఏ), టాటా ఏఐఏ రైజింగ్ ఇండియా ఫండ్ ను విడుదల చేసింది. ఇది భారతదేశ వృద్ధి కథనంలో పాల్గొనేందుకు వినియోగదారుల కోసం ఒక ప్రత్యేక మార్గాన్ని తెరుస్తుంది. ఈ కొత్త ఫండ్ ఆఫరింగ్ ఈ నెల 31 వరకు తెరిచి ఉంటుంది. రైజింగ్ ఇండియా ఫండ్ ఆత్మనిర్భర్ భారత్ కథను నడిపించే కీలక రంగాలు, కంపెనీలలో పెట్టుబడి పెడుతుంది. ఈ సందర్భంగా, టాటా ఏఐఏ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్, చీఫ్ ఇన్వెస్ట్మెంట్ ఆఫీసర్ హర్షద్ పాటిల్ మాట్లాడుతూ.. పటిష్టంగా నడిచే పరిశోధన ప్రక్రియ, బాటమ్-అప్ స్టాక్ ఎంపిక విధానంతో పాలసీదారులకు శాశ్వత విలువ, రాబడిని అందించడానికి కట్టుబడి ఉన్నామని అన్నారు.

రాజకీయంగానే ప్రత్యర్థులు.. అవినీతిలో భాగస్వాములే: బీసీవై

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : చంద్రబాబు, పెద్దిరెడ్డి రాజకీయంగానే ప్రత్యర్థులు, అవినీతిలో భాగస్వాములే ఇద్దరి మధ్య చీకటి ఒప్పందాలు ఉన్నాయని అంతే కాకుండా వైసీపీ, టీడీపీకి రాష్ట్రంలోని అవినీతి అక్రమాలకు పాల్పడి రాష్ట్రాన్ని లూటీ చేశారని భారత చైతన్య యువజన (బీసీవై) పార్టీ అధ్యక్షులు రామచంద్ర యాదవ్ సంచలన అరోపిం చారు. శుక్రవారం ఐలాపురం హోటల్‌లో నిర్వహించిన విలేక రుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్మోహనరెడ్డి సర్కార్ అధికారంలోకి వచ్చిన తరువాత పెద్ద ఎత్తున అవినీతి అక్రమాలకు పాల్పడి రాష్ట్రాన్ని లూటీ చేశారని ఆరోపించారు. ఇప్పుడు మరొక్క సారి అవకాశం ఇవ్వాలని కోరుతున్నారన్నా రు. రాష్ట్రంలో ఇంకా మిగిలిపోయి ఉన్న వాటిని పూర్తిగా దోపి డీ చేయడానికి నేను సిద్ధం అంటూ ప్రజలను మభ్య పెట్టేం దుకు బయలుదేరారని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు గానీ రాష్ట్ర విభజన తర్వాత అధికారంలో ఉన్న టిడిపి ఏ ఒక్క వర్గానికి మంచి చేయకపోగా, ప్రాజెక్టుల పేరు చెప్పి, అనేక రకాలుగా అవినీతి చేశారన్నారు. రాష్ట్రం విడిపోయిన తర్వాత ఈ రెండు పార్టీల ప్రభుత్వాలు రాజధాని నిర్మించడంలో గానీ, పోలవరం, వెలుగొండ ప్రాజెక్టు, హింద్రీనివా లాంటి ప్రాజె క్టులు పూర్తి చేయకపోగా, రాష్ట్రాన్ని పూర్తిగా దోపిడీ చేశారని మండిపడ్డారు. రాష్ట్రానికి గానీ, రైతాంగానికి, యువతకు, మహిళలకు, బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి అయితే చేయలేదు గానీ అధికారాన్ని చెరో అయిదేళ్లు పంచుకున్నారని అన్నారు. 2014లో అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా రాయలసీమలో నీటి ప్రాజెక్టులు, రోడ్డు పనులు చివరకు చంద్రబాబు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గంలో రోడ్డు పనులు కూడా రామచంద్రారెడ్డికి సంబంధించిన పీఎల్ ఆర్ కంపెనీ చేసిందని వివరించారు. చంద్రబాబు అధికారంలో ఉన్న అయిదేళ్లు రాయలసీమలో పనులను టీడీపీ వాళ్లు కాకుండా రామచంద్రారెడ్డి కంపెనీకి వేల కోట్ల రూపాయల పనులు అప్పగించారంటే వీళ్లిద్దరి మధ్య ఉన్న చీకటి ఒప్పం దాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని అన్నారు. రాష్ట్ర సంప దను, రాష్ట్రంలో జరుగుతున్న అవినీతి సొమ్ములో ఆ రెండు పార్టీలకు భాగస్వామ్యం ఉందన్నారు. గత టీడీపీ హయాంలో పోలవరం ప్రాజెక్టు పనులు నవయుగ, ట్రాన్స్ రాయ్ నిర్వ హించగా టీడీపీ పది వేల కోట్లు అవినీతి పాల్పడిందని ఆరో పించారు. ఈ పార్టీల వికృత రాజకీయ క్రీడల్లో సామాన్య ప్రజలు నష్టపోతున్నారన్నారు. ఆయా పార్టీల్లోని అమాయక కార్యకర్తలు కేసులు పెట్టించుకుని జైల్లకు వెళుతూ ఇబ్బందులు పడుతున్నారన్నారు. చిత్తూరు జిల్లాలో మాదిరిగా రాష్ట్ర వ్యాప్తంగానూ ఈ రెండు పార్టీలు పదేళ్లలో పది లక్షల కోట్లు అవినీతికి పాల్పడ్డాయని ఆరోపించారు. ఈ రెండు పార్టీల అవినీతిని అరికట్టడానికి ప్రత్యామ్నాయ రాజకీయ వ్యవస్థ కోసం ఏర్పడి మీ ముందుకు వస్తున్న తమ పార్టీని ఆదరించాలని విజ్ఞప్తి చేశారు.

విశాలాంధ్ర ఎన్టీఆర్ జిల్లా

పేదలకు వస్త్ర, అన్నదానం

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : చిన పాతపాటి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అంబడిపూడి చిన పాతపాటి కుమారుడు అంబడిపూడి మోహన్‌కుమార్ నిర్వహణలో సీపీఐ నగర కార్యవర్గ సభ్యులు సంగుల పేరయ్య ఆధ్యక్షతన కృష్ణలంక చలసాని నగర్‌లోని సిద్దెం కృష్ణారెడ్డి భవన్‌లో శుక్రవారం అంబడిపూడి చిన పాతపాటి 3వ వర్ధంతి సభ జరిగింది. ఈ కార్యక్రమానికి సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్, సీపీఐ నగర కార్యదర్శి జీ.కోటేశ్వరరావు, ప్రముఖ పారిశ్రామికవేత్త కోగంటి వెంకట సత్యనారాయణ, శ్రీవిజయవాడ టాక్సీ సొసైటీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కంచర్ల నాగేశ్వరరావు, నగర నాయకులు ఈమని దామోదరం, పాతపాటి చిన్ననాటి స్నేహితులు జల్లి.చిన్నారావు, సీపీఐ 17వ డివిజన్ కార్యదర్శి సయ్యద్ సుభానీ ముఖ్య ఆహ్వానితులుగా విచ్చేశారు. తొలత అంబడిపూడి చిన పాతపాటి చిత్ర పటానికి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పేద వృద్ధ మహిళలకు చీరల పంపిణీ చేసి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య నాయకులు మాట్లాడుతూ అంబడిపూడి చిన పాతపాటితో తమకున్న సన్నిహిత సంబంధాలను గుర్తు చేసుకున్నారు. ఆయన పేరిట పేదలకు పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఆయన కుమారుడు అంబడిపూడి మోహన్ కుమార్‌ను అభినందిస్తూ మునుముందు ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చలసాని నగర్‌లోని 17, 18 డివిజన్‌ల నుండి పురుషులు, మహిళలు, వృద్ధులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేశారు.

చెక్‌పోస్ట్‌ల వద్ద అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-విజయవాడ (క్రైమ్): చెక్‌పోస్ట్‌ల వద్ద కేంద్రా బలగాలు అప్రమత్తంగా ఉండాలని డీసీపీ అధిరాజ్ సింగ్ రాణా, కే.శ్రీనివాసరావులు అన్నారు. శుక్రవారం సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఏర్పాటు చేసిన సరిహద్దు చెక్ పోస్ట్‌లను, కేంద్ర బలగాలకు ఏర్పాటు చేసిన వసతులను పరిశీలించారు. ఎన్టీఆర్ జిల్లా, కృష్ణాజిల్లాల సరిహద్దు పటమట పోలీస్ స్టేషన్ పరిధిలోని గూడవల్లి చెక్ పోస్ట్‌ను, డిప్యూటీ పోలీస్ కమీషనర్ శ్రీ కె.శ్రీనివాసరావు మైలవరం సబ్ డివిజన్ లోని తిరువూరు (రాజుపేట) ఇంటిగ్రేటేడ్ చెక్ పోస్ట్ ను పరిశీలించి స్వయంగా వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సదరు చెక్ పోస్ట్ ల వద్ద వాహనాల రాకపోకలు, తనిఖీలను కాసేపు పరిశీలించి, ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున చెక్ పోస్టు సిబ్బంది ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని, ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి అక్రమ నగదు, మద్యం, నాటు సారా, గంజాయి ఇతర అక్రమ రవాణాలను అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. సిబ్బంది నిరంతరం వాహన తనిఖీలు ముమ్మరం చేయాలన్నారు. నగదు, మద్యం మొదలగునవి పట్టుబడిన వెంటనే తక్షణమే అధికారులకు సమాచారం అందించి తదుపరి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నిర్లక్ష్యం వహించకుండ అప్పగించిన విధులను సక్రమంగా నిర్వర్తించాలని పలు అంశాలపై చెక్ పోస్టు సిబ్బందికి సూచనలు చేశారు. అనంతరం ఆయా చెక్ పోస్ట్ ప్రాంతాలలో సెంట్రల్ బలగాలు అయిన సి.ఐ.ఎస్.ఎఫ్. సిబ్బందికి ఏర్పాటు చేసిన వసతి గృహాలను పరిశీలించి వారి అవసరాలను తెలుసుకుని తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులకు తగు సూచనలు చేశారు.

నాటి స్నేహం.. నేటికీ మధురం

విశాలాంధ్ర -పమిడిముక్కల: గత యాభై సంవత్సరాల క్రితం కలిసి చదువుకున్న జ్ఞాపకాలు నేటికీ మధుర స్మృతులు గా ఉండటం చాలా సంతోషంగా ఉందని సిహెచ్.ప్రసాద్ అన్నారు.శుక్రవారం తాడంకి లోని ప్రసాద్ నివాసం వద్ద సభ్యులు ఆత్మీయ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా తమ కుటుంబ సభ్యులు పరిచయ కార్యక్రమం నిర్వహించారు.మంటాడ, తాడంకి, గురజాడ మద్రివాడ గోపువానిపాలెం కనుమూరు గ్రామాల నుండి విద్యార్థులు తాడంకి పాఠశాల కు వచ్చేవారిని ఆనాటి ఉపాధ్యాయులు బోధించిన పాఠ్యాంశాలు నేటికీ గుర్తు కు వస్తాయని అన్నారు.నేటి సమాజం లో విద్యార్థులు కు గురువు విలువ తెలియటం లేదని తల్లిదండ్రులు హిత బోధ చెయ్యాలని అన్నారు.ఈ సందర్భంగా "రీ యూనియన్" పేరుతో 140 సభ్యులు ప్రతి సంవత్సరం అందరం కలుసుకునే విధంగా కార్యాచరణ ప్రణాళిక తయారు చేశామని తెలిపారు.

విజయవాడలో భారీగా నగదు పట్టివేత

విశాలాంధ్ర - విజయవాడ (క్రైమ్): ఏపీలో ఎన్నికలకు సమయం దగ్గరపడుతుండటంతో పోలీసులు తనిఖీలు ముమ్మరం చేశారు. ఇప్పటికే రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమల్లో ఉండగా.. అధికారులు విస్తృతంగా తనిఖీలు చేస్తున్నారు. విజయవాడ గవర్నర్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులు భారీగా నగదును సీజ్ చేశారు. ఓ కారులో నగదు తీసుకువెళుతుండగా అధికారులు పట్టుకున్నారు. పట్టుబడ్డ నగదు.. సుమారు కోటి 50 లక్షలు ఉన్నట్లు సమాచారం. ఫ్లైయింగ్ స్క్వాడ్ ఇంఛార్జ్ గోవింద్ ప్రమణ్ కుమార్, జి.సుబ్బారెడ్డి స్టాటిక్ సర్వియలెన్స్ టీం, గవర్నర్ పేట సీఐ, ఎస్సై సంయుక్తంగా దాడులు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో.. 26.33 లక్షల నగదు, 2.6 కేజీలు బంగారం, నగదు బంగారం కలిపి 1.6 కోట్లుగా గుర్తించారు. ఎన్టీఆర్ కాంప్లెక్స్ పార్కింగ్ వద్ద పట్టుకున్నారు. కాగా.. అంత డబ్బుకు సరైన ఆధారాలు చూపించలేకపోవడంతో సీజ్ చేశారు. అనంతరం.. ఐటీ డిపార్ట్మెంట్, జీఎస్టీకి పరిశీలన కోసం సమాచారం అందించారు. కాగా.. ఈ ఘటనపై కేసు నమోదు చేసి.. దర్యాప్తు చేశారు. గాదె రవీంద్రబాబు అనే వ్యక్తి కారులో తరలిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పోలీసులు తనిఖీలు చేపడుతున్నారు.

Andhra Hospitals
(Vijayawada) Pvt Ltd
Prakasam Road, Vijayawada - 520002
Phone : 0866 - 2571122, 9290310070
E-mail: ggr.andhrahospitals@gmail.com

Dr. P.V.Ramana Murthy
M.S. FRCS (UK), FMAS, FIAGES
Managing Director

MEDICAL & HEALTH
AP State Government Employees can avail
Medical Reimbursement facility
at Andhra Hospitals, Vijayawada.
మా హాస్పిటల్ నందు Dr.YSR ఆరోగ్య శ్రీ, E.H.S. మరియు
అన్ని ప్రముఖ ఇన్సూరెన్స్ కంపెనీల నగదు రహిత (క్యాష్‌లెస్) వైద్య సేవలు కలవు.
Contact : 0866 - 2571122, 9290310070, 9603611149

NOTICE
IN THE HON'BLE COURT OF XII ADDL. DISTRICT JUDGE: VIJAYAWADA
I.P.NO 40/2013
Between :
Yarlagadda Rambabu and another .... Petitioners
And
P.Lalkhan and others ....Respondents
24th Respondent :
Mallela Satyavathi, W/o Dasu, C/o 53-1-352, C/o Appayamma, Christuraja puram, Mallelavari street, Vijayawada.
The above named Petitioners filed the above petition against you and others for declaring them as involvents and for other reliefs and the said petition was posted to 25-03-2024 for your appearance. You have to attend at 10.30 AM on that day before the above said Hon'ble Court in person or through advocate, failing which the above petition will be decided setting you exparty.
(By Order of the Court)
Ch. Ajay Kumar, B.Com., B.L,
Advocate
Jadagamvari Street
Suryaraopet, Vijayawada-2
Ph: 2432345; 9848128444

ఈఎస్ఏఎఫ్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ తో కేర్ హెల్త్ ఇన్సూరెన్స్ కార్పొరేట్ ఏజెన్సీ ఒప్పందం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ఈఎస్ఎఫ్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్, కేర్ హెల్త్ ఇన్సూరెన్స్, కార్పొరేట్ ఏజెన్సీ ఒప్పందాన్ని కుదుర్చుకోవడం ద్వారా వినియోగదారులకు విస్తృత శ్రేణిలో ఆర్థిక పరిష్కారాలను అందించాలనే లక్ష్యం దిశగా ఒక ముఖ్యమైన ముందడుగు వేశాయి. ఈ ఒప్పందం, తమ ఉత్పత్తి శ్రేణిని విస్తరించడానికి, బ్యాంకింగ్ లేని, తగినంతగా బ్యాంకింగ్ సేవలు అందుబాటులో లేని వారికి ఆర్థిక స్థిరత్వాన్ని నిర్ధారించాలనే నిబద్ధతను ఈఎస్ఏఎఫ్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ నొక్కి చెబుతుంది. ఈ భాగస్వామ్యం ద్వారా, ఈఎస్ఏఎఫ్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ కేర్ హెల్త్ ఇన్సూరెన్స్ యొక్క ప్రత్యేకమైన, వినూత్నమైన ఆరోగ్య బీమా పరిష్కారాలను తమ విస్తృత కస్టమర్ నెట్వర్క్ అందుబాటులోకి తీసుకువస్తుంది. ఈ ఉత్పత్తులు ఈఎస్ఏఎఫ్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ ఖాతాదారులకు చెందిన రిటైల్, గ్రూప్ విభాగాల అవసరాలు రెండింటినీ తీరుస్తాయి. ఈ భాగస్వామ్యం, బ్యాంక్ కస్టమర్లకు వారి ఆరోగ్య బీమా అవసరాల కోసం సమగ్ర పరిష్కారాన్ని అందిస్తుంది.

శాంసంగ్ నుంచి ఏఐ, హైపర్ కనెక్టివిటీ

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): శాంసంగ్ ఎలక్ట్రానిక్స్ వైస్ ఛైర్మన్, సీఈవో, డివైస్ ఎక్స్‌పీరియన్స్ డివిజన్ హెడ్ జోంగ్-హీ హాన్, ముంబైలోని జియో వరల్డ్ ప్లాజాలో శాంసంగ్ బీకేసీ స్టోర్ ప్రారంభించిన తర్వాత మొదటిసారి సందర్శించారు. టెక్ అవగాహన ఉన్న వినియోగదారులకు ఏఐ, హైపర్ కనెక్టివిటీని తీసుకురావడం ద్వారా భారతీయ మార్కెట్ పట్ల కంపెనీ నిబద్ధతను నొక్కిచెప్పారు. టెలివిజన్‌లు, డిజిటల్ ఉపకరణాల నుండి స్మార్ట్‌ఫోన్‌ల వరకు దాని ఉత్పత్తి పోర్ట్‌ఫోలియో అంతటా శాంసంగ్ యొక్క తాజా ఏఐ ఆవిష్కరణలను అనుభవించవలసిందిగా ఆయన వినియోగదారులను ఆహ్వానించారు.

శాంసంగ్ నుంచి గెలాక్సీ ఏ 55 5జీ, గెలాక్సీ ఏ35 5జీ

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): భారతదేశపు అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ శాంసంగ్, అద్భుతమైన ఆవిష్కరణలతో కూడిన గెలాక్సీ ఏ55 5జీ, గెలాక్సీ ఏ35 5జీలను విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది. నూతన ఏ సిరీస్ మొబైల్ పరికరాలు గొరిల్లా గ్లాస్ విక్టస్ ప్లస్ రక్షణ, ఏఐ ద్వారా మెరుగుపరచబడిన కెమెరా ఫీచర్‌లు, అనేక ఇతర కొత్త ఫీచర్‌లతో పాటు ట్యాంపర్-రెసిస్టెంట్ సెక్యూరిటీ సొల్యూషన్, శాంసంగ్ నాక్స్ వాల్ట్, బహుళ ప్రతిష్ఠాత్మక ఫీచర్లతో సహా మరెన్నో నూతన ఫీచర్లను ఇవి కలిగి ఉంటాయి.

సన్ రైజర్స్ హైదరాబాద్ అధికారిక ఐస్ క్రీమ్ భాగస్వామిగా అరుణ్ ఐస్ క్రీమ్స్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): దక్షిణ భారతదేశంలోని ప్రముఖ ఐస్ క్రీమ్ బ్రాండ్ అరుణ్ ఐస్‌క్రీమ్స్, టీ20 కప్ 2024 సీజన్ కు అధికారిక ఐస్ క్రీమ్ పార్ట్‌నర్ గా సన్ రైజర్స్ హైదరాబాద్ తో తన భాగస్వామ్యాన్ని ఎంతో ఉత్సాహంగా ప్రకటించింది. ఈ భాగస్వామ్యం అరుణ్ ఐస్ క్రీమ్ కు ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది. ఎందుకంటే ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మార్కెట్‌లో తమ ఉనికిని బలోపేతం చేయడానికి సంస్థ ప్రయత్నిస్తోంది. అత్యంత సమర్థవంత పాట్ కమ్మిన్స్ నేతృత్వంలోని సన్ రైజర్స్ హైదరాబాద్ డైనమిక్ టీమ్ మాదిరిగానే, అరుణ్ ఐస్ క్రీమ్స్ కూడా విభిన్న అభిరుచులకు, ప్రాధాన్యతలకు అనుగుణంగా విస్తృత శ్రేణి రుచులను, ప్రత్యేకతలను అందిస్తోంది.

సీఆర్ నగర్‌కు రోడ్లు, కాలువలు కల్పించాలి

- సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి

విశాలాంధ్ర-గుంటూరు: గుంటూరు రూరల్ చంద్ర రాజేశ్వరరావు(సీఆర్) నగర్‌లో రోడ్లు, కాలువల సౌకర్యం కల్పించాలని సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి డిమాండ్ చేశారు. చంద్ర రాజేశ్వరరావు నగర్ సీపీఐ కార్యదర్శుల సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సమావేశంలో కోట మాల్యాద్రి మాట్లాడుతూ సీఆర్ నగర్‌లో పేదల ఫలితంగా విద్యుత్, రోడ్లు, కాలువలు తాత్కాలికంగా ఏర్పాటు చేసుకోగలిగామని అలాగే పట్టా సర్వే నిర్వహించి వారిని, ఓట్లు సాధించుకోగలిగామని స్వచ్ఛ భారత్‌లో భాగంగా జిల్లాలోనే ఎక్కడ లేని విధంగా సుమారు 3000 మరుగుదొడ్లు నిర్మించుకోగలిగామని అన్నారు. కానీ నూతనంగా ఏర్పడిన నగరపాలక సంస్థ పాలకవర్గం అభివృద్ధిపై దృష్టి పెట్టలేదని అన్నారు. వెంటనే మెయిన్ రోడ్డు అలాగే సైడ్ రోడ్లు, కాలువల నిర్మాణంపై దృష్టి పెట్టాలని కోరారు. మెయిన్ రోడ్లకు సంబంధించి గత ఎంపీ కాలంలోనే శంకుస్థాపన చేయడం జరిగిందని, ఇప్పటికీ అది కార్యరూపం దాల్చలేదని అన్నారు. మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీపీఐ సీనియర్ నాయకులు నూతలపాటి వెంకటేశ్వరరావు, నగర నాయకులు రావుల అంజిబాబు, దేవానాయక్, నాగుల్ మీరా, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

మైలవరం వైసీపీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పనిచేస్తాం..

విశాలాంధ్ర - మైలవరం: నియోజకవర్గం వైఎస్ఆర్‌సీపీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని ఆ పార్టీ నాయకులు స్పష్టం చేశారు. శుక్రవారం సాయంత్రం స్థానిక వైఎస్ఆర్‌సీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆ పార్టీ మైలవరం నియోజకవర్గం పరిశీలకులు కర్ర హర్షవర్ధన్ రెడ్డి, అప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి, మైలవరం ఎమ్మెల్యే అభ్యర్థి సర్నాల తిరుపతిరావు తో కలిసి మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా మైలవరం నియోజకవర్గానికి నూతనంగా పరిశీలకులుగా నియమించిన కర్ర హర్షవర్ధన్ రెడ్డి, మరో పరిశీలకులు అప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మైలవరం నియోజకవర్గం బీసీ యాదవ సామాజిక వర్గానికి చెందిన నిరుపేద అయిన, సామాన్యుడైన సర్నాల తిరుపతిరావును ఎంపిక చేయటం జరిగిందని, అతని గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని వెల్లడించారు, అదేవిధంగా మైలవరం నియోజకవర్గ చరిత్రలో గతంలో ఎన్నడూ లేని విధంగా బీసీ సామాజిక వర్గానికి చెందిన సర్నాల తిరుపతిరావుని గెలిపించడం ద్వారా నియోజకవర్గ చరిత్రను తిరగరాస్తామన్నారు, ఎన్నికల్లో పేదవానికి, పెత్తందారుకు మధ్య పోటీ జరగనుందని ఈ పోటీలో పేదవాడే విజయం సాధించనున్నట్లు వెల్లడించారు, పేద, బడుగు, బలహీన వర్గాల పక్షపాతి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని రాష్ట్రంలో అత్యధిక సీట్లు బడుగు బలహీన వర్గాలకే ఇచ్చిన గొప్ప నేత జగన్మోహన్ రెడ్డి అని స్పష్టం చేశారు, మైలవరం నియోజకవర్గంలో అందరి సహకారంతో అందరిని కలుపుకుపోతూ విజయమే లక్ష్యంగా పనిచేస్తామని వారు పేర్కొన్నారు, పార్టీ మారిన వసంత కృష్ణప్రసాద్ పై ఇన్నాళ్లు సర్నాల తిరుపతిరావు యాదవ్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు, చట్టం చూపుగా వచ్చి ఇంటి సొమ్ము తిని ఇంటి వాసాలు లెక్క పెట్టినట్టు ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ వ్యవహరిస్తున్నారన్నారు. ప్రత్యర్థి ఎదురయ్యాక యుద్ధమే చేస్తాం కానీ వెనక్కి తగ్గేది లేదన్నారు, వసంత కృష్ణప్రసాద్ మా దగ్గరకి వచ్చారు కానీ, ఆయన దగ్గరకు మేమెప్పుడూ వెళ్లలేదన్నారు, నన్ను గతంలో జెడ్పీటీసీ గా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గెలిపించారో, ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ గెలిపించారో రాబోయే ఎన్నికలలో చూద్దాం అని సవాలు విసిరారు, అడుగుకో మాట, గంటకో తీరుగా వసంత ప్రవర్తిస్తున్నారని దుయ్యబట్టారు, ప్రజలు మంచి చేసే ప్రజల ముందుకు మేం వెళ్తున్నాం, డబ్బు అనే ఆశతో ఎమ్మెల్యే వసంత వస్తున్నారని ఆరోపించారు, ఇక్కడ మరో సారి గెలిచి ఇసుక, గ్రావెల్, మట్టి దోచుకుందామనుకుంటున్నారని, ప్రజల మీద ప్రేమతో రావటం లేదన్నారు, వైయస్సార్ పార్టీ స్థాపించిన నాటి నుండి మేము పార్టీలోనే ఉన్నామని, మా దగ్గరకు వసంత కృష్ణప్రసాద్ వచ్చారని గుర్తు చేశారు. నియోజకవర్గ పరిశీలకులు కర్రా హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ పార్టీ మారడానికి కారణాలు ఆయనే సమాధానం చెప్పాలన్నారు. వసంత కృష్ణప్రసాద్ లాంటి వ్యక్తులు ఎంతో మంది రావచ్చు, పోవచ్చునని, సామాన్య కార్యకర్తని సైతం గుర్తించి విలువనిచ్చే పార్టీ వైసీపీ అని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఎంపీపీ వైస్ అప్పిడి సత్యనారాయణ రెడ్డి, సర్పంచ్ మంజు భార్గవి, జెడ్పీ వైస్ చైర్ పర్సన్ గరికపాటి శ్రీదేవి, మాజీ ఎంపీపీ జొన్నలగడ్డ గంగాధర్ రావు, జి కొండూరు జెడ్పీటీసీ మంద జక్రధర్ రావు పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ముచ్చల సవ్వడితో 'సిద్ధేంద్రునికి' నీరాజనాలు

విశాలాంధ్ర-కూచిపూడి: శ్రీ బాల త్రిపుర సుందరి సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి వారి 261 వార్షిక కళ్యాణోత్సవాలు సందర్భంగా నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా మూడవ రోజైన శుక్రవారం రెండు తెలుగు రాష్ట్రాల నుంచి విచ్చేసిన కళాకారుల మువ్వల సవ్వడితో కూచిపూడి అలరించింది. కూచిపూడి నాట్యాచార్యులుడాక్టర్ వేదాంతం రాధేశ్యాం, డాక్టర్ వేదాంతం రామలింగ శాస్త్రిడాక్టర్ చింతా రవి బాలకృష్ణ లా నేతృత్వంలో నాట్య కళాకారులునిర్వహించిన పలుఅంశాలు ఆకట్టుకున్నాయి. దీనిలో నాట్యాచారిణిడాక్టర్ కనక విజయలక్ష్మి (నరసాపురం) భరతభూమి నాట్య శాస్త్రంలో పొందుపరిచిన దశ రూపకాలలో ఒకటైన బాణ రూపక ధాయిలతో ప్రయోగాత్మకంగా చేసిన"నవరస దైవ విలాసం"కూచిపూడి నృత్య రూపకం నూతన ఒరవడిని సృష్టించింది. ఆమె తన శిష్యులతో నిర్వహించిన ఈ నృత్య రూపకం ప్రదర్శించి ప్రేక్షకుల ప్రశంసలు పొందింది. నాట్యాచార్య డాక్టర్ చింతా రవి బాలకృష్ణ నృత్య దర్శకత్వంలో రూపొందించిన మోహిని భస్మాసుర అలరించింది. అలనాటి నాట్యాచార్యులు యక్షగానాన్ని పురుషులతో నిర్వహించగా ప్రయోగాత్మకంగా బాలకృష్ణ బాలికలతో ప్రదర్శింపజేసి ఆకట్టుకుని పొందారు. భస్మాసురునిగాజల్లూరిశరణ్య, మోహినిగాలంక సాయినాగ సుస్మిత, విష్ణుమూర్తిగా విష్ణుభట్ల లలిత, పరమేశ్వరునిగాపోతురాజు శ్రావ్య (గ్రీష్మ,పార్వతిగా లింగమనేని తేజస్వి, నారదునిగాపేరాదరిత శ్రీ అంజని తమ తమ పాత్రలలో జీవించారు. వీరితోపాటు ప్రమదగణాలు, మంత్రులు, నక్కతి మణులుగా మరి కొంతమంది విద్యార్థులు నర్తించారు. నాట్యాచారిణి బత్తిన సరిత (గుడివాడ) రుక్మిణీ ప్రవేశ దరువును ప్రదర్శించటంతో పాటు తన శిష్యులతో చిరంజీవత్వం, తత్వవేమకు రామదాసు కీర్తనలను ప్రదర్శించారు. వేదాంతం కూచిపూడి కళాపరిషత్ (అగ్రిపల్లి) వ్యవస్థాపకులు వేదాంతం దేవి భవాని శిష్యులు కె విజాగ సంకీర్తన, సాయి ప్రణవి, కే త్రిభువనలు గణపతి స్తుతి, స్వాగతం కృష్ణా.. అంశాలను ప్రదర్శించి ప్రేక్షకుల మన్ననలు పొందారు. వేదాంతం పార్థసారథి (విజయవాడ) ఐశ్వర్య, రూప, జాహ్నవి, శిరీష, శరణి, దాత్రి, చిరుహాసిని జయదేవుని అష్టపది చందన చర్చిత, గోపికృష్ణ అంశాలను ప్రదర్శించారు సుప్ప ఉదయ్ మహతి (హైదరాబాద్) శిష్యులు వర్షా రెడ్డి, సంజన, మైథిలి కుందన, కనిష్క, కీర్తన, నిశ్చిత, అనిత లు కీర్తించు నర్తన గణనాథుని... అంశం ప్రదర్శించారు. వీణ అయ్యర్ (హైదరాబాద్) విఘ్నేశ్వరుని ప్రవేశ జతులను ప్రదర్శించారు. తొలుత తిరుమల తిరుపతి దేవస్థానం సహకారంతో డాక్టర్ వేదాంతం వెంకట దుర్గా భవాని సంగీత విభావరి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాలను మచిలీపట్నం ఎలక్ట్రికల్ డి ఈ మస్తాన భాస్కర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు కళాకారులను, అతిథులను జ్ఞాపికలతో, ప్రశంసా పత్రాలతో, అంగవస్త్రాలతో సత్కరించారు.

సంక్షేమ సారథి జగనన్న: ఉప్పాల రాము

విశాలాంధ్ర-పెడన: పేదల భవిష్యత్తును సంక్షేమ ఫలాలతో తీర్చిదిద్దిన రథసారథి సీఎం జగన్మోహన్ రెడ్డి అని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పెడన నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఉప్పాల రాముపేర్కొన్నారు.పట్టణంలోకొత్తపేట నుండి శుక్రవారం రాము వైసిపి నాయకులతో కలసి ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. తొలుత కొత్తపేటలో కొలువై ఉన్న పైడమ్మ అమ్మవారి దేవస్థానములో స్థానిక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కృష్ణా జడ్పీ చైర్మన్ ఉప్పాల హారికతో కలిసి ఉప్పాల రాము ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉప్పాల రాము ఇంటింటికి వెళ్లి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చి ఫ్యాను గుర్తుపై ఓటు వేసి తనను

ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరుతూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఉప్పాల రాముకు కొత్తపేటలో నివసించే ప్రజలు అడుగడుగునా నీరాజనాలు పలికారు. దారి పొడుగునా మహిళలు హారతులు ఇచ్చి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఉప్పాల రాము మాట్లాడుతూ వైఎస్ జగన్ మరో మారు ముఖ్యమంత్రి అయితే నవరత్నాల పథకాలు యథావిధిగా కొనసాగుతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పెడన మున్సిపల్ చైర్ పర్సన్ కటకం నాగ కుమారి ప్రసాద్, వైస్ చైర్మన్లు మొహమ్మద్ ఖాజా, బైలపాటి జ్యోతి, మున్సిపల్ కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ బళ్ల గంగయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్లు బందారు ఆనంద్‌ప్రసాద్, బళ్ల జోష్నారాణి, మున్సిపల్ కౌన్సిలర్లు కటకం ప్రసాద్, మెట్ల గోపి ప్రసాద్, బల్ల పద్మ సూర్యచంద్రరావు, బాబులాల్, సిరివెళ్ల జయశ్రీ, కోమట్ల అనిల్, మెట్ల సుబ్రమణ్యం, ఉమ్మిటి తిరుమల, తిప్పా పండు, పిచ్చిక నరేష్, కొసనం కరుణా కుమారి, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు వీరంకి నరసింహారావు, వైసీపీ పట్టణ అధ్యక్షులు బందారు మల్లికార్జునరావు, పెడన పట్టణ సచివాలయాల కన్వీనర్ మతిన్ ఖాన్, కోడూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

శ్రామిక వ్యతిరేక పార్టీలకు గుణపాఠం చెప్పాలి

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : రానున్న పార్లమెంట్, అసెంబ్లీలకు జరిగే ఎన్నికల్లో సోషలిస్టు యూనిటీ సెంటర్ ఆఫ్ ఇండియా(కమ్యూనిస్టు) పార్టీ పోటీ చేస్తుందని దానిలో భాగంగా ఏపీలో 4 లోక్‌సభ స్థానాలు, ఎంపిక్ స్థానాలకు పోటీ చేస్తున్నామని వాటి అభ్యర్థులను కూడా ప్రకటిస్తున్నామని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, కేంద్ర కమిటీ సభ్యులు బి.ఎస్.అమర్‌నాథ్ తెలిపారు. శుక్రవారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత పదేళ్లుగా మోడి ప్రభుత్వం హిందుత్వ ఎజెండా చేస్తూ హిందూ మతంతో పాటు సహా అన్ని మతాలు, కులాలు మధ్య విద్వేషాలను రెచ్చగొడుతుందన్నారు. దేశంలో 90 శాతం శ్రామిక ప్రజలకు వ్యతిరేకంగా పెట్టుబడిదారులకు అనుకూలమైన విధానాలు చేపట్టిందన్నారు.ప్రజా ధనంతో నిర్మించిన పబ్లిక్ రంగ సమస్థలన్నింటిని

పెట్టుబడిదారులకు దారాదత్తం చేస్తోందన్నారు. జీఎస్టీ పేరుతో 14.5 లక్షల కోట్ల రూపాయలు ప్రజలపై భారం వేసిందన్నారు. పెట్రోల్, డీసెల్, వంటగ్యాస్, ఇతర అన్ని నిత్యావసర వస్తువుల ధరలు భారీగా పెంచింది. మరోవైపు వాటిపైన ప్రజల్లో పెరుగుతున్న ప్రజా నిరసనను అణిచివేయడానికి,పక్కమార్గం పట్టించడానికి, ప్రజల ఐక్యతను విచ్ఛిన్నం చేయడానికి మతోన్మాద విధానాలు అవలంబిస్తోందన్నారు.ప్రజాతంత్ర,లౌకిక విధానాలకను తుంగలో తొక్కుతూ ఫాసిస్టు చర్యలకు పాల్పడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.బి జె పి పెట్టుబడిదారీ వర్గానికి ఒక నమ్మిన బంటుగా పనిచేస్తోందన్నారు.గతంలో ప్రజా వ్యతిరేకంగా పాలన చేసిన టీడీపీ, జన సేనతో కలిసి ఎన్నికల్లో గెలవడం కోసం రాష్ట్రానికి ద్రోహం చేసిన కేంద్ర బీజేపీ నాయకుల దగ్గర మోకరిల్లుతూ పొత్తు ద్వారా అధికారంలోకి రావాలనుకుంటోందన్నారు.ఈ మూడు కూటములు ప్రాంతీయ, పెట్టు బడిదారివర్గానికి ప్రతినిధులు. ఈ పార్టీలు మరియు కూటములు ఎన్నికల్లో గెలిచి ప్ రజల మౌలిక సమస్యలకు పరిష్కారం చూపలేరని, ప్రజా స మస్యల పరిష్కారం కావాలంటే సమాజంలో సమూలమైన మార్పు కొఅకు ప్రజాతంత్ర ప్రజా ఉద్యమ నిర్మాణం మాత్రం మాత్ర మే సరియైన ప్రత్యామ్నాయ మార్గమని భావించి ఎన్ని కల్లో పోటీ చేస్తున్నామని తమను ఆదరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్ఈఆర్ జిల్లా ఇన్‌చార్జి,పార్లమెంట్ అభ్యర్థి జి.లలిత,సెంట్రల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎల్.హేమవద్దతి పాల్గొన్నారు.

ఘనంగా శ్రీముత్యాలమ్మ విగ్రహ ప్రతిష్ఠ

విశాలాంధ్ర-కంచికచర్ల: మండలం పరిధిలోని కీసర మున్నేటి సమీపంలో అంగరంగ వైభవంగా శ్రీ ముత్యాలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ శుక్రవారం ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ప్రతిష్ఠ ను పురస్కరించుకుని ఆలయ ప్రాంగణంలో విశేష పూజలతో పాటు వేద,స్వస్తి,గోపూజ,మండపార్చనలు, కుంకుమ అర్చనలు అభిషేకాలు బోనాలు సమర్పణలు గావించారు.భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించు కున్నారు.ఈకార్యక్రమంలో ఆలయ చైర్మన్ దంపతులు యర్రగుండ్ల రాయక్కృష్ణ ,స్వాతి. ఉపాధ్యక్షులు పరిటాల కోటేశ్వరరావు (రాము),దివ్య, జెడ్పీటీసీ సభ్యురాలు వేల్పుల ప్రశాంతి,రమేష్,విగ్రహ దాత మునగ,శ్రీనివాసరావు, గ్రామ ఉప సర్పంచ్ చలమల ప్రభాకర్,కమిటీ సభ్యులు వేముల మహాలక్ష్మయ్య,కుక్కల శ్రీనివాసరావు, చెరుకుమల్లి నాగరాజు, బదరుల సురేష్, దర్శి కృష్ణ తదితరులు పాల్గొన్నారు. తదనంతరం పెద్ద సంఖ్యలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ ప్రతిష్ఠ కార్యక్రమంలో సహాయ సహకారాలు అందించిన గ్రామ ప్రజలకి పోలీసులకు మెడికల్ క్యాంపు నిర్వహించిన ఆశ వర్కర్లకు ప్రతి ఒక్కరికి ఆలయ చైర్మన్ రాయక్కృష్ణ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజలకు భరోసానిచ్చేలా పోలీసులు కవాతు

విశాలాంధ్ర-పెడన : రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికల నిర్వహణ కొరకు ప్రజలకు మేమున్నాం అని భరోసానిచ్చేందుకు డీఎస్పీ డిఎస్పీ కె రమేష్ బాబు పర్యవేక్షణలో సిఐ నాగేంద్ర కుమార్ ఆధ్వర్యంలో పెడన పోలీస్ స్టేషన్ నుండి బస్టాండ్ సెంటర్, బంటుమిల్లి రోడ్డు, మార్కెట్ యార్డ్, గూడూరు నుండి రామలక్ష్మి వీవర్స్ కాలనీ మీదుగా దక్షిణ తెలుగు పాలెం లలో పట్టణ ఇన్స్పెక్టర్ సబ్ ఇన్స్పెక్టర్లు 65 మంది కేంద్ర పారా మిలిటరీ బలగాలు 90 మంది సిబ్బందితో ఫ్లాగ్ మార్చ్ లను నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీ రమేష్ బాబు మాట్లాడుతూ ప్రజలకు రక్షణగా ప్రజాస్వామ్య సంరక్షణలో ఓటు హక్కును వినియోగించుకొనేందుకు నిర్భయముగా భయపక్షపాతాలు లేకుండా ఉండేందుకు పోలీసు వారు ఎప్పుడూ ప్రజలకు అండగా ఉంటారని ప్రజలు ఎటువంటి అపోహలకు గురి కావద్దని ప్రతి ఒక్కరికి రక్షణ కల్పించాల్సిన బాధ్యత పోలీసు వారిదేనని తెలియజేస్తూ నిర్భయముగా ప్రజలందరూ వారి ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలియజేశారు. సిఐ నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ ఇప్పటికే ఎన్నికల కోడ్ అమలులో ఉందని ఎన్నికల ప్రవర్తన నియమావళిని తప్పకుండా పాటించడంతోపాటు రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును ప్రజలందరూ స్వేచ్ఛగా వినియోగించుకొని ప్రశాంత ఎన్నికలకు దోహదపడాలని ఎన్నికల్లో ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా మండలంలో అన్ని సమస్యాత్మక గ్రామాలు కాలనీలలో ఎన్నికలవేళ ఎలాంటి గొడవలు, అల్లర్లు హింసకు దూరంగా ఉండాలని కవాతు నిర్వహిస్తూ ప్రజల్లో చైతన్య పరుస్తున్నట్లు చెప్పారు.

డ్రగ్స్ కంటైనర్‌పై సీబీఐ విచారణ చేయించాలి

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : విశాఖలో సీజ్ చేసిన డ్రగ్స్ కంటైనర్‌పై అధికార, ప్రతిపక్ష పార్టీలు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటున్నారని దీనిపై తక్షణం సిబిఐ విచారణ చేసి ప్రజలకు నిజాలు వెల్లడించాలని ప్రజా శాంతి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ కే.ఏ.పాల్ డిమాండ్ చేశారు. శుక్రవారం గాంధీనగర్‌లోని హోటల్ ఐలాపురంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విశాఖలో 25 వేల కిలోల డ్రగ్స్ దొరికాయి,ఎన్నికల్లో డబ్బు,మద్యం సరిపోక డ్రగ్స్‌ను యువతను,ప్రజలను మత్తులో ఉంచి వారు ఓటు ఎవరికి వెస్తున్నామో తెలియకుండా చేసి గెలవాలని కుట్రపన్నుతున్నారన్నారు. ప్రధాని మోడీ బినామీ అయిన అదానీ ఓర్టులో ఇటువంటి దశలో జరిగాయి ప్రపంచం మన రాష్ట్రంలో కూడా తీసుకువచ్చి గెలవాలి అని చూస్తున్నారన్నారు.తాను ఆంధ్ర ప్రదేశ్ ను అమెరికా చేసే సత్తా ఉందని,అవినీతికి పాల్పడ్డ ఎమ్మెల్యేలను, ఎం పి లను జైల్లో పెట్టే సత్తా కూడా తనకే ఉందన్నారు.రాష్ట్రంలో దరిద్ర పాలన, కుటుంబ పాలన,అప్పులు పాలన కావాలా అమెరికా లాంటి అభివృద్ధి కావాలా అనేది ప్రజలు తేల్చుకోవాలన్నారు.ఏ పి లో ప్రజలు ఒక అవకాశం ఇవ్వండి అభివృద్ధి అంటే చేసిచూపిస్తా అన్నారు.రానున్న ఎన్నికల్లో ఎవరు ఊహించని విధంగా కేజ్రీవాల్ ,కుమారస్వామిలాగా ముఖ్యమంత్రి అవుతా అన్నారు.అన్ని పార్టీల నాయకులు అవినీతి పరులు అటువంటి వారిని ప్రజలు కోరుకోరు ఒకవేళ కోరుకుంటే బుర్రలేని వారు అవుతారన్నారు.చంద్రబాబు ఎవరు డబ్బు ఇస్తే వారికి సీటు ఇస్తారు, నేను ప్రాణం ఉన్నంత వరకు ప్రజల కోసం పోరాటం చేస్తానని అన్నారు.పవన్ కళ్యాణ్ ప్యాకేజ్ స్టార్ ను పిఠాపురం ప్రజలు చిత్తు చిత్తుగా ఓడించాలన్నారు. మోడి కృష్ణారెడ్డికి 1200 కోట్లు 5 పార్టీలకు ఎలక్టోరల్ బాండ్స్ ద్వారా ఎందుకు ఇచ్చారు అని ప్రశ్నించారు, ప్రతి వాలంటీర్ ఒక్కక్కరూ 100 ఓట్లు ప్రజాశాంతి పార్టీకి వేపించండి అని పిలుపు నిచ్చారు.తాను విశాఖ ఎం పి గా పోటీ చేస్తాను, నాకు పోటీగా ఎవరు నిలబడినా తట్టుకోలేరన్నారు.

సీతారామాంజనేయ స్వామి వారి దేవస్థానం విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం

విశాలాంధ్ర - కంచికచర్ల: కంచికచర్ల పట్టణం లో స్వస్తిశ్రీ చాంద్రమానేన శ్రీ శోభకృత్ నామ సంవత్సర ఫాల్గుణ మాస బహుళ చతుర్దశ ఆదివారం ది.24.03.2024 నుండి తదియ ది.28.03.2024 గురువారం వరకు శ్రీ సీతారామాంజనేయ స్వామి, శ్రీ రాజ్యలక్ష్మీ దేవి, శ్రీ లక్ష్మీనరసింహ స్వామి, జీవధ్వజ, విమానశిఖర, రాజగోపుర ప్రతిష్ఠాపనమహోత్స వం కార్యక్రమాలు జరుగునని ప్రతిష్ఠా మహోత్సవ శుభ సుమూర్తము ది. 28-03-2024 ఉదయం గ: 9:41 ని॥లకు జరుగునని తెలియజేశారు.ఈ సందర్భం గా దేవాలయ కమిటీ వారు మాట్లాడుతూ ఎన్.టి.ఆర్ జిల్లా కంచికచర్ల గ్రామంలో భక్తుల మనోభీష్టముతో అత్యంత శోభాయమానముగా రాతితో నిర్మింపబడిన ఆలయంలో ఆర్తత్రాణపరాయణుడు, అనాథ రక్షకుడు, జగన్మోహనాకారుడు, భక్తుల కోర్కెల తీర్చు భక్త సులభుడు, శ్రీ సీతారామాంజనేయ స్వామి, శ్రీ రాజ్యలక్ష్మీ దేవి,శ్రీ లక్ష్మీనరసింహస్వామి వార్ల శిలాబింబ ప్రతిష్ఠ మరియు జీవధ్వజ, విమానగోపుర, రాజగోపుర ప్రతిష్ఠా మహోత్సవము జరుపతలపెట్టాము.ఈ ప్రతిష్ఠా మహోత్సవము ఆగమప్రవర శ్రీమాన్ బృందావనం ప్రసాదాచార్యులు వారిచే %c% శ్రీమాన్ ఆగమప్రవర శ్రీ భాష్యం వెంకటరామ శేషాద్రుల్ (తారకరామ)వారి నేతృత్వ మున సమర్పణలైన ఋత్విక్ వరేణ్యుల సహాయ సహకారములతో ఈ ప్రతిష్ఠా కార్యక్రమములు జరుగును.కావున యావన్మంది భక్తులు ఈ కార్యక్రమములో పాల్గొని తమవంతు సహాయ సహకారాలు లు ధన, ధాన్యవస్తు రూపేణ సహస్త పరహస్తములతో అందించి, స్వామిని దర్శించి,తీర్థ ప్రసాదములను స్వీకరించి అనుగ్రహపాత్రులై ఆలయ అభివృద్ధి కమిటీ -కంచికచర్ల వారు తెలిపారు. కార్యక్రమ వివరములు ది.24-03-2024 ఆదివారం ఉదయం ఉదయం.విష్వక్సేన పూజ, పుణ్యాహవాచనము, విఖనస పితాశ అవిష్కరణ, సుదర్శన పూజ, అకల్మష హోమం.సాయంత్రం : భగవత్ ప్రార్థన, విష్వక్సేన పూజ, అఖండ జ్యోతి ప్రజ్వలన, ఋత్విగ్వరణము, రక్షాబంధన, దీక్షాధారణ, మేధినీ పూజ, అంకురార్పణం, నీరాజన మంత్రపుష్పం, తీర్థప్రసాద గోష్ఠి. ది. 25-03-2024 సోమవారం ఉదయం ఉదయం : గం॥ 7:30 ని॥ లకు విష్వక్సేన పూజ, పుణ్యాహవాచనము పంచగవ్య ఆరాధన, పంచ గవ్యస్నానం, వాస్తు పూజ, వాస్తు హోమం, వాస్తు పర్యగ్నీకరణ, అక్షి మోచనం, అగ్నిమధన, ప్రధాన అగ్ని, ప్రతిష్ఠ, జలాధివాసం, పంచగవ్యాధి వాసం, అధివాసాంగ హోమం, నీరాజనం, తీర్థప్రసాద గోష్ఠి.సాయంత్రం : పంచాగ్ని ప్రణయనం, నవగ్రహ స్థాపన, నవగ్రహ పూజ, నవగ్రహ హోమం, ఉక్తహోమములు, నీరాజనం, తీర్థప్రసాద గోష్ఠి.ది. 26-03-2024 మంగళవారం ఉదయం : గం॥ 7:30 ని॥లకు విష్వక్సేన పూజ, పుణ్యాహవాచనము అగ్ని ఆరాధన, చతుర్థ కలశస్నపన, క్షీరాధివాసం, అధివాసాంగ హోమం, నీరాజనం, తీర్థప్రసాద గోష్ఠి.సాయంత్రం: సామూహిక లక్ష్మీ కుంకుమార్చన, అగ్నిఆరాధన, చతుర్దశాంతి,కుంభారాధన, కుంభాభిమర్శన, మహాశాంతి హోమం నీరాజనం, తీర్థప్రసాద గోష్ఠి. ది. 27-03-2024 బుధవారం ఉదయం ఉదయం: గం॥ 7:30 ని॥లకు విష్వక్సేన పూజ, పుణ్యాహవాచన, ప్రాతస్సవనం, దశాంశ హోమములు, జలాధివాసము, అధివాసాంగ హోమం, నీరాజనం, తీర్థప్రసాద గోష్ఠి.సాయంత్రం: గం॥ 7:30 ని॥లకు ప్రభూత బలి ప్రధానం రాత్రి : గం॥ 7:30 ని॥లకు సాయం స్వపనము, ధాన్యాధివాసం, శయ్యాధివాసం పుష్పాధి వాసం,హోత్ర ప్రసంశన, సర్వదేవతాహ్వానం, అద్భుత మహాశాంతి హోమం, చతుర్వేద పారాయణం, తీర్థప్రసాద గోష్ఠి. ది. 28-03-2024 గురువారం ఉదయం ఉదయం: విష్వక్సేన పూజ, పుణ్యాహవాచన, అగ్ని ఆరాధన, రత్నన్యాసం ధాతున్యాసం, బీజన్యాసము, యంత్రన్యాసం. విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవ సుముహూర్తము ఉదయం గంగి 9.41 ని॥లకు పీఠారోహణ- కలావాహనం (స్వాతి నక్షత్రయుక్త వృషభ లగ్న పుష్కరాంశమున) ఉదయం గం॥ 10:30 ని॥లకు మహాశాంతి హోమం, పూర్ణాహుతి,ఉదయం గం॥ 11:00 లకు అన్న సమారాధన సాయంత్రం గం॥ 6:30 ని॥లకు శాంతి కళ్యాణం (సీతారామమ కల్యాణం) జరుగునని ఆలయ అభివృద్ధి కమిటీ - కంచికచర్ల వారు తెలిపారు.

క్వారీ మూతకు చేతులెత్తేసిన అధికారులు..

అధికారులతో మాట్లాడుతున్న వర్ల

క్వారీ నుంచి బయటకు పంపుతున్న యంత్రాలు

విశాలాంధ్ర-పమిడిముక్కల: లంకపల్లి ఇసుక క్వారీ లో అక్రమ రవాణా చేస్తున్న ఇసుకను ఆపుదల చేయాలంటూ తెలుగు దేశం,జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థి వర్ల కుమార రాజా అధికారులకు ఫిర్యాదు చేసినా ఎవ్వరూ స్పందించక పోగా తమ పరిధిలో లేదని చేతులెత్తేశారని దీనితో తెదేపా జనసేన కార్యకర్తలు, స్థానిక ప్రజలతో అడ్డుకున్నారు. గురువారం రాత్రి ఇసుక క్వారీ లో లోడింగ్ ఆపకపోవడంతో పరిసర గ్రామాల ప్రజలు క్వారీ వద్దకు చేరుకుని లారీలను అడ్డుకుని ఇసుక ను అక్కడే పోయించేశారు.ఈ సందర్భంగా వర్ల మాట్లాడుతూ గత రెండు రోజులు కిందట ఎన్నికల కోడ్ అమలు లో ఉన్నా నిరాటంకంగా సాగుతున్న ఇసుక మాఫియా ని అపమని అందోళన చేసి అధికారులు కు ఫిర్యాదు చేసిన ఎవ్వరూ స్పందించక పోవడంతో వర్ల కుమార రాజా ఆధ్వర్యంలో క్వారీ వద్దకు వెళ్లి లారీలను అడ్డుకున్నారు.మైనింగ్ ఏఇ ప్రతాప్ రెడ్డి కి వర్ల ఫోన్ చేసి ఎమ్మెల్యే కైలె అనిల్ కుమార్ పై చర్యలు తీసుకున్నారు ఇసుక అక్రమ రవాణా పై తహసీల్దార్ కు రాత్రి కి అప్పజెప్పడమే తమ బాధ్యతని వారేవరో మాకు తెలియదని తెలిపారు.అక్రమంగా ఇసుక తరలింపు పై స్థానిక తహశీల్దార్ సత్యనారాయణ ను ప్రశ్నించగా ఏమీ చేయలేమని తెలపగా, స్పెషల్ ఎన్ఫోర్స్‌మెంట్ అధికారి శ్రీదేవి తో చెప్పగా ఎన్నికల తీసుకోవాలని తెలపగా ఆయన యంత్రాలను సీజ్ చేసే అధికారం తమకు లేదని తెలిపారు, క్వారీ నిబ్బంది ని ప్రశ్నించగా ఏరోజు సొమ్ము ఆరోజు విధులు వల్ల తహశీల్దార్ చెప్పిన సమాధానం చెప్పటం తో అక్కడ కు వచ్చి ప్రజలు కోపం తో లారీల్లో ఇసుక ఖాళీ చేయ్యాలని అక్కడ ఉన్న ప్రొక్లెయిన్లు కూడా పంపాలంటూ కేకలు వేసి హెచ్చరించి వేయడం తో లారీలను నుంచి వసూలు వసూలు చేసిన రూ.12వేలు వారికి వెల్లించడం తో లారీల్లోని ఇసుక అక్కడే పోసి ఖాళీ లారీలు వెనుతిరిగాయి.ఇది కూడా పూర్తి వేయాలని డిమాండ్ చేయటంతో స్థానిక ఎస్ఐ కె.శ్రీనివాస్ సదరు ప్రాంతానికి వచ్చి రహదారి పూర్తిస్థాయి శాంతి భద్రతలను విఘాతం కలగకుండా చూడాలని వర్ల కు ఎస్ఐ తెలిపారు.ఏదిఏమైనా ఈ ప్రాంతంలో ఇసుక తరలింపు ఆగదని లారీల వల్ల రహదారులు ధ్వంసమయ్యాని సదరు గ్రామాలకి చెందిన ప్రజలు వాపోతున్నారు.ఈ కార్యక్రమంలో రాజులపాటి శ్రీనివాస రావు,కె.బాబ్జి జక్కా శ్రీనివాస రావు ఫంటా సురేష్ నాదెళ్ల సుబ్రహ్మణ్యం అబ్దుల్ అలీ బోలెం లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

చెత్త, కోళ్ల వ్యర్థాలు తొలగించాలి

విశాలాంధ్ర - మంగళగిరి : రాజకమల్ 100 అడుగుల రోడ్‌లో డంపింగ్ యార్డ్‌ను తలపిస్తున్న చెత్తను వెంటనే తొలగించి గ్రామ ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, సహాయ కార్యదర్శి యర్రగుంట్ల వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ జొన్నా మల్లికార్జునరావు, దాగర్ల మూడి మధుసూదన్ రావు కోరారు. చిన్నకాకాని గ్రామంలోని రాజకమల్ 100 అడుగుల రోడ్డు పక్కన ఉన్న ఖాళీ ప్రదేశాన్ని డంపింగ్ యార్డ్‌గా మారుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అక్కడ వేస్తున్న వేస్టేజీను తగులబెట్టడంతో గ్రామ ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ కమిషనర్ కార్యాలయంలో శుక్రవారం వినతిపత్రాన్ని సీపీఐ నాయకులు చిన్న కాకాని గ్రామస్థులు అందించారు. దుర్వాసనలు వెదజల్లుతూ, గ్రామ వాసులు అనారోగ్యాల పాలవుతున్నారన్నారు. గ్రామస్థుల అనారోగ్య బారిన పడకుండా కాపాడాలని కోరారు. సీపీఐ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.